నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం
27 మార్చి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా



## అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి

# నిఘా కట్టుదిట్టం

జగ్గయ్యపేట /ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 26, మేజర్ న్యూస్ : ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఎన్నికలను నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని, అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి ప్రత్యేక చెక్‌పోస్టలతో నిఘాను కట్టుదిట్టం చేసినట్లు 2

- ప్రలోభాలకు ఆస్కారం లేని వాతావారణంలో ఎన్నికల నిర్వహణకు కృషి
- నగదు, మద్యం, విలువైన వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు
- ఎన్టీఆర్, సూర్యాపేట జిల్లాల అధికారుల మధ్య మంచి సమన్వయం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

# ట్రోలింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తాం




**వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ గ్రూపులలో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే గ్రూప్ అడ్మిన్‌దే పూర్తి బాధ్యత**

**జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జరగబోనున్న సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే 2



పార్టీ నిర్వహణకు

# రూ. 10కోట్ల విరాళం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య :** జనసేన పార్టీ ఉన్నతి కోసం మొదటి నుంచి తన స్వార్జితాన్ని పార్టీ కోసం వెచ్చిస్తూ వస్తున్న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరోసారి భారీ విరాళాన్ని అందిం చారు. తన పారితోషికం నుంచి ఎప్పటికప్పుడు పార్టీకే కాకుండా సామాజిక సేవలకు, అధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆపదలో ఉన్నవారిని ఆదుకొనేందుకు విరాళం ఇస్తుంటారు. ఈ క్రమంలోనే జన సేన పార్టీ నిర్వహణ అవసరాల నిమిత్తం రూ. 10 కోట్ల స్వార్జితాన్ని విరాళంగా అందించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు సమక్షంలో పార్టీ కోశాధికారి ఎ.వి.రత్నంకి విరాళం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మిగతా 2లో...

సకల సౌభాగ్యాలు ఇచ్చే దేవత

# నిదానంపాటి అమ్మవారు



**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

**నిదానంపాటి అమ్మవారికి మంత్రి పూజలు**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : లోక కల్యాణం కోసం భూమిపై పార్వతీ దేవి అవతారమే నిదానంపాటి లక్ష్మీ అమ్మవారు అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. స్థానిక నల్లచెరువు 12వ లైను ఎల్.బి.నగర్‌లో ఉన్న శ్రీనిదానంపాటి లక్ష్మి అమ్మవారి త్రిశక్తి పీఠంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ

వివరాలు 2లో

ఎన్నికల రిటర్నింగ్ అధికారులు

# పక్కాగా వ్యవహరించాలి

**జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మిగతా 2లో

# అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి నిఘా కట్టుదిట్టం







(మొదటిపేజీ తరువాయి)

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. మంగళవారం జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు టోల్‌ప్లాజా సమీపంలోని రామ్‌కో లెర్నింగ్ సెంటర్ సమావేశమందిరంలో ఎన్టీఆర్ జిల్లా, సూర్యాపేట జిల్లాల అంతర్రాష్ట్ర సరిహద్దుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండు జిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, ఎస్.వెంకటరావు, ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతిరాణా టాటా, సూర్యాపేట జిల్లా ఎస్పీ బీకే రాహుల్ హెగ్డే, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్‌తో పాటు సరిహద్దు నియోజకవర్గాల ఆర్వోలు, రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, రవాణా, ఐటీ, కమర్షియల్ ట్యాక్స్, జీఎస్టీ, అటవీ, బ్యాంకింగ్ తదితర శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు వెంబడి నగదు, మద్యం, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో ఇప్పటికే తీసుకున్న చర్యలు, కొనసాగించాల్సిన చర్యలు, రెండు జిల్లాల మధ్య సమన్వయం, సహకారం తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రలోభాలకు తావులేని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించే క్రమంలో ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా రెండు జిల్లాల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగిందని.. నగదు, మద్యం, మత్తు పదార్థాలు, విలువైన వస్తువులు వంటి వాటి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి నిఘాను పటిష్టం చేశామని.. రెండు జిల్లాల అధికారుల మధ్య మంచి సమన్వయంతో, సమాచార మార్పిడితో సహకారంతో మంచి ఫలితాలు ఉంటాయని వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు (ఎఫ్ఎస్టీ), స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు (ఎస్ఎస్టీ) క్రియాశీలంగా పనిచేస్తున్నాయని.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కూడా సమర్థవంతంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. రెండు జిల్లాల ఉన్నతాధికారులు, నోడల్ అధికారుల మధ్య పరస్పర సహకారం బాగుందని.. ఇదేవిధమైన సహకారాన్ని ఎన్నికలు ముగిసేవరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. ముక్త్యాల, గరికపాడు, వత్సవాయి తదితర చెక్‌పోస్టులు ముఖ్యమైనవని.. చాలా కీలకమైన గరికపాడు చెక్‌పోస్టును ఇప్పటికే బలోపేతం చేశామని.. అవసరం మేరకు మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ చెక్‌పోస్టులు 24 గంటల పాటు పనిచేస్తున్నాయన్నారు. సరిహద్దు ప్రాంత గ్రామాల్లో గత ఎన్నికల్లో చోటుచేసుకున్న సంఘటనల ఆధారంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు.

**సరిహద్దుల సమన్వయ సమావేశంతో గొప్ప మేలు**

**సీపీ కాంతిరాణా టాటా**

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా మాట్లాడుతూ నగదు, మద్యం వంటి వాటి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు, సరిహద్దు గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు రెండు జిల్లాల సరిహద్దుల సమన్వయ సమావేశం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పోలీస్, సెబ్, రెవెన్యూ, ఎక్సైజ్, అటవీ, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల మధ్య సమన్వయానికి దోహదం చేస్తుందన్నారు. నాలుగైదు పోలీస్ స్టేషన్ల పరిధిలో 5 ఉమ్మడి చెక్‌పోస్టులు ఉన్నాయని.. 9 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులతో పాటు మరో ఆరు చెక్‌పోస్టులు జిల్లాలోపల పనిచేస్తున్నాయని.. అవసరం మేరకు వీటి సంఖ్య పెంచనున్నట్లు తెలిపారు. సరిహద్దుకు రెండువైపులా శాంతిభద్రతలు, నగదు, మద్యం వంటి వాటి అక్రమ రవాణా తదితరాలకు సంబంధించి ఏవైనా సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు అధికారుల మధ్య సమన్వయం, సహకారం అవసరమవుతుందని పేర్కొన్నారు. వాహనాల తనిఖీలను ముమ్మరం చేసినట్లు తెలిపారు. గత పదిరోజుల్లో ఎన్టీఆర్ జిల్లాలో రూ. 1.5 కోట్ల మేర నగదుతో పాటు మొత్తం దాదాపు రూ. 3.60 కోట్ల విలువైన సీజర్లు జరిగినట్లు తెలిపారు. గరికపాడు చెక్‌పోస్టు వద్ద రూ. 50 లక్షల నుంచి రూ. 60 లక్షల వరకు సీజ్ చేసినట్లు సీపీ కాంతిరాణా టాటా వివరించారు.

సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు మాట్లాడుతూ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్టీఆర్ జిల్లా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం, ఇన్ఫర్మేషన్ షేరింగ్ తదితరాల ద్వారా మంచి సహకారం లభించిందని.. ఇదే రకమైన సహకారాన్ని ఈ ఎన్నికల సమయంలో ఎన్టీఆర్ జిల్లాకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని.. ఒక్కో చెక్‌పోస్టు వద్ద పది మందికి తగ్గకుండా సిబ్బందిని మోహరించినట్లు తెలిపారు. ఎన్టీఆర్, పల్నాడ్ జిల్లాలకు సరైన సహకారం అందించడం ద్వారా ఎన్నికలను నిష్పాక్షపాతంగా, ప్రలోభాలకు ఆస్కారం లేని వాతావరణంలో నిర్వహించడంలో భాగస్వాములమవుతామని కలెక్టర్ వెంకటరావు పేర్కొన్నారు.

సూర్యాపేట జిల్లా ఎస్పీ బీకే రాహుల్ హెగ్డే మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రా సరిహద్దుకు సంబంధించి రామాపురం ఎక్స్ రోడ్, దొండపాడు వంటి క్రాస్ పాయింట్స్ ఉన్నాయని.. ఈ ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి.. వాటిని పోలీస్ కంట్రోల్‌రూం, ఎన్నికల కంట్రోల్‌రూంలకు అనుసంధానించినట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర, అంతర శాఖల చెక్‌పోస్టుల్లో సీసీటీవీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సీజర్స్ రిలీజ్‌కు జిల్లాస్థాయి గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ పనిచేస్తోందని ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాకు మంచి సహాయ సహకారాలు అందిస్తున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు, ఎస్పీ బీకే రాహుల్ హెగ్డేలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, సీపీ కాంతిరాణా టాటా, జేసీ డా. పి.సంపత్ కుమార్ తదితరులు సత్కరించారు. సమావేశంలో నందిగామ ఆర్వో ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్వో జి.వెంకటేశ్వర్లు, కోదాడ ఆర్డీవో సీహెచ్ సూర్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా ఏడీసీపీ, పోలీస్ నోడల్ అధికారి ఎం.కృష్ణమూర్తినాయుడు, ఎల్‌డీఎం కె.ప్రియాంక, రెండు జిల్లాల పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా తదితర శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ నిర్వహణకు రూ.10కోట్ల విరాళం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ "స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడపించడానికి మోతీలాల్ నెహ్రూ వంటి గొప్ప నాయకులు తమ స్వార్జితాన్ని ఉద్యమానికి విరాళంగా ఇచ్చేవారు. ఆ రోజుల్లో తమ సొంత డబ్బును వెచ్చించిన తీరు గొప్పది. ఓ సదాశయం కోసం, రాష్ట్ర భవిష్యత్తును సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జనసేన సాగిస్తున్న రాజకీయ ప్రయాణానికి నా వంతుగా ఇప్పుడు ఎన్నికల ప్రచార ఖర్చుల నిమిత్తం రూ.10 కోట్లను అందజేస్తున్నాను. ఇది పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. జనసేన పార్టీ ప్రయాణానికి సగటు కూలి తన చిన్నపాటి సంపాదనలో రూ.వంద పక్కన పెట్టి పార్టీ ఎదుగుదలకు ఎంతగానో తోడ్పాడుతున్నారు. ఓ బెల్దారీ మేస్త్రి రూ.లక్ష విరాళం అందించారు. అలాగే పింఛను నుంచి వచ్చే సొమ్ములో కొంత భాగం పార్టీకి తమ వంతుగా పంపుతున్న సగటు మనుషులెందరో ఉన్నారు. వారంతా ఎన్నో ఆశలతో, ఆశయాలతో నిర్మించిన పార్టీ కోసం తమ వంతు సాయం అందిస్తున్నారు. అలాంటి వారి స్ఫూర్తితో నేను సినిమాల ద్వారా వచ్చిన నా కష్టార్జితాన్ని, ప్రభుత్వానికి పన్నులు కట్టిన తర్వాత నా దగ్గర ఉన్న డబ్బును పార్టీ కోసం అందించడం చాలా సంతోషంగా ఉంది. ఎన్నికల వేళ ఈ డబ్బు పార్టీకి ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నాను" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు బి.మహేందర్ రెడ్డి, జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, పార్టీ నేతలు మర్రెడ్డి శ్రీనివాస్, పంచకర్ల సందీప్, శతంగెళ్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## సకల సౌభాగ్యాలు ఇచ్చే దేవత నిదానంపాటి అమ్మవారు

(మొదటిపేజీ తరువాయి)



నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ సకల సౌభాగ్యాలు ఇచ్చే దేవత నిదానంపాటి అమ్మవారు అని పేర్కొన్నారు. 28వ డివిజన్ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, మాలమహానాడు నగర అధ్యక్షుడు జేవీఎస్ నాగరాజు ఆహ్వానం మేరకు ఆలయాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కొద్ది సేపు ముచ్చటించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జె.బాలఅంకయ్య(స్వామి), ఇతర కమిటీ సభ్యులు రజినిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ద అంకాలు, సురేష్, రామారావు, సాయి, శ్రీనివాసులు, విఘ్నేష్, లక్ష్మణ్, వైఎస్సార్ సీపీ నాయకులు నర్సిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రోలింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు వినియోగిస్తున్న ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఎలాంటి సమాచారాన్ని ఇతరులకు షేర్ చేస్తున్నాము అనేది గమనించి నడుచుకోవాలి. వాట్సాప్ గ్రూపులు నిర్వహిస్తున్న వారు ఆ గ్రూపులలో ఏదైనా అనాలోచిత / తప్పుడు సమాచారం / బెదిరింపులకు పాల్పడేవి కనుక పోస్ట్ చేయబడితే దానికి పూర్తి బాధ్యత అడ్మిన్ వహించాల్సి వస్తుంది. వాట్సప్, టెలిగ్రాం ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విటర్ (ఎక్స్) మరియు యూట్యూబ్ వంటి గ్రూప్ లో ప్రతి పోస్టుకి బాధ్యత తీసుకోవాలి. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందువలన సామాజిక మాధ్యమాల వేదికగా అనాలోచిత ట్రోలింగ్లు, తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడడం, ఇతరుల మనోభావాలకు భంగం వాటిల్లే వ్యవహరించడం వంటి చట్ట వ్యతిరేకమైన పనులలో భాగస్వామం అయిన యెడల అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోనుబడతాయి. సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసభ్యకర, అభ్యంతరకర, విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టింగులకు సంబంధించిన సమాచారం మీకు తెలిస్తే వెంటనే కృష్ణాజిల్లా పోలీస్ వాట్సప్ నెంబర్. 9490617672 కు సమాచారం తెలియజేయండి. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

## ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పక్కాగా వ్యవహరించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం అవసరమైన అన్ని ప్రక్రియలను రిటర్నింగ్ అధికారులు ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, గుంటూరు తూర్పు నియోజవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి ,తెనాలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజాతో కలసి సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారులతో కలిసి మరోసారి రిటర్నింగ్ అధికారులు పరిశీలించి పోలింగ్ రోజు వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ అధికారులకు శిక్షణ, ఈవీఎంల ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు, స్ట్రాంగ్ రూంల ఏర్పాటు, కమిషనింగ్, పోలింగ్ అధికారులకు డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి పూర్తి స్థాయి ఏర్పాట్లతో పాటు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలన్నారు. ఈవీఎంలకు సంబంధించిన విషయంలో రిటర్నింగ్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రతి విషయాన్ని స్వయంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ అధికారులకు, అత్యవసర సర్వీసుల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ అవసరమైన ఏర్పాట్లు, సిబ్బందిని నియమించుకోవాలన్నారు. ఈవీఎం బ్యాలెట్, ఇతర స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ పత్రాల ప్రింటింగ్ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారికి, ఎన్నికల సంఘానికి ప్రతిరోజు అందించే నివేదికలు రిటర్నింగ్ అధికారుల స్వయంగా పరిశీలించిన తరువాతే అందించాలన్నారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు లక్ష్మీరాజ్యం, ఆర్డీవో పి.శ్రీఖర్, గుంటూరు పార్లమెంట్ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ కమిటీ నోడల్ అధికారి శివరామకృష్ణ, ఐటీ నోడల్ అధికారి రఘు, ఎంసీఎంసీ కమిటీ నోడల్ అధికారి వీరాచారి, నగరపాలక సంస్థ ఎస్ఈ శ్యాం సుందర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అపోహలకు గురి కావద్దు





**భయపక్షపాతాలు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోండి**

**ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసువారిదే..**

**కృష్ణలంకలో ఫ్లాగ్ మార్చ్‌లో సీఐ మురళీకృష్ణ**

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకొనుటకు నిర్భయంగా, భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని కృష్ణలంక సీఐ మురళీకృష్ణ అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఆదేశాల మేరకు మంగళవారం కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని స్వర్గపురి కట్ట నుండి రాణి గారి తోట వరకు కృష్ణలంక ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ సుమారు గా 50 మంది సివిల్, ఏ.ఆర్. పారామిలటరీ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌లను నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి అపోహలకు గురికావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేశారు. నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సీఐ మురళీకృష్ణ తెలియజేశారు.

# పంట కాలువలోకి లారీ బోల్తా





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ – నాగాయలంక ప్రధాన పంట కాలువలోనికి ధాన్యపు లోడ్‌తో వెళుతున్న లారీ బోల్తా కొట్టగా ఎవరికి ఏ విధమైన ప్రమాధం జరగలేదు. మంగళవారం మోపిదేవి మండలం బొబ్బర్లంక నుండి ధాన్యం లోడ్‌తో నాగాయలంక ధాన్యం మిల్‌కు ధాన్యం లోడ్‌తో వెలుతున్న తరుణంలో అవనిగడ్డ సివారు బందలాయిచెరువు మలుపు వద్ద పంట కాలువలోనికి దూసుకుపోయి లారీ బోల్తా కొట్టిన సంఘటన జరిగింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనపై ఎస్.ఐ జి రమేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నగరంలో భరతనాట్యం చిత్ర బృందం సందడి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** క్రైమ్,కామెడి ఎలిమెంట్స్ తో తెరకెక్కిన భరతనాట్యం చిత్రం ఏప్రిల్ 5 వ తేదీన విడుదల కానున్నట్లు ఆ చిత్ర కథానాయకుడు సూర్య తేజ ఏలే తెలిపారు. నగరంలో భరతనాట్యం చిత్ర బృందం సందడి చేసింది. ఆ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా విజయవాడలోని ఓ ప్రముఖ హెూటల్ నందు ఆ చిత్ర యూనిట్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిత్ర కథానాయకుడు సూర్యతేజ ఏలే మాట్లాడారు....క్రైమ్,కామెడి ఎలిమెంట్స్ తో ఈ చిత్రం ఉంటుందన్నారు.ఏప్రిల్ ఐదో వ తారీఖున ఈ చిత్రం ప్రేక్షకులు ముందుకు రానుందన్నారు. ప్రతి ఒక్కరు చిత్రాన్ని చూసి ఆదరించాలని కోరారు. ఈ చిత్రానికి తానే కథను రాశానని,రాసే సమయంలో ఈ చిత్రంలో హీరోగా నటిస్తానని అనుకోలేదన్నారు.తప్పనిసరి పరిస్థితుల్లో హీరోగా నటించాల్సి వచ్చిందన్నారు. సినిమాలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకుడిని ఉత్కంఠ పరిచేలా ఉంటుందని చెప్పారు. అనంతరం ప్రొడ్యూసర్ పాయల్ సరఫ్ మాట్లాడుతూ..ప్రొడ్యూసర్ గా ఇది తనకు తొలి చిత్రం అని,అమ్మవారి ఆశీర్వచనాలతో ఈ చిత్రం ప్రమోషన్స్ విజయవాడ నుంచి ప్రారంభించామని చెప్పారు.చిత్రం ప్రమోషన్స్ లో భాగంగా విజయవాడకు వచ్చామని, రాజమండ్రి ,కాకినాడ ,వైజాగ్ వెళ్తున్నామని తెలిపారు.పి ఆర్ బ్యానర్స్ పైన ఈ చిత్రం విడుదల కానుందన్నారు. అనంతరం హీరోయిన్ మీనాక్షి గోస్వామి మాట్లాడుతూ తెలుగులో నటిస్తున్న మొదటి చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ చిత్రంలో తన క్యారెక్టర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అన్నారు. తదనంతరం డైరెక్టర్ కెవిఆర్ మహేంద్ర మాట్లాడుతూ...తన తొలి చిత్రం దొరసాని పెద్ద హిట్ అయిందన్నారు. ఆనంద్ దేవరకొండ తో తొలి చిత్రం తీశానని, రెండో చిత్రం కూడా నూతన నటీనటులతో తీశానని చెప్పారు.భరతనాట్యం అనే టైటిల్ మూవీకి రిలేటెడ్ గా ఉండబోతుందన్నారు.ఈ చిత్రంలో సీనియర్ నటులు అజయ్ గోష్, కమెడియన్ హర్ష, హర్షవర్ధన్ నటించారని తెలిపారు.ఈ చిత్రానికి సంబంధించి ట్రెజర్ ట్రైలర్‌కు విశేష స్పందన లభించిందన్నారు.కంటెంట్ ఉంటే చిన్న చిత్రాలు కూడా విజయాన్ని సాధిస్తాయని, ఏప్రిల్ 5న ప్రతి ఒక్కరూ థియేటర్లకు వచ్చి చిత్రాన్ని చూసి ఆదరించాలని కోరారు. చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా విద్యార్థులను కలిసినప్పుడు విశేష స్పందన లభించిందని చెప్పారు.

## సోచ్ నుంచి కొత్త స్ప్రింగ్ సమ్మర్ కలెక్షన్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రముఖ ఈవెనింగ్, అకేషన్ వేర్ బ్రాండ్, సోచ్, తమ తాజా స్ప్రింగ్ సమ్మర్ కలెక్షన్ 2024ని విడుదల చేసింది. ఈ కొత్త కలెక్షన్‌లో సమ్మర్ వార్డ్‌రోబ్‌ను ప్రత్యేకమైన ఎథ్నిక్ అందాలతో సమున్నతం చేస్తామని హామీ ఇచ్చే అనేక రకాల ఫ్యాబ్రిక్స్, స్టైల్స్ ఉన్నాయి. ఇండిగో హ్యూస్, షిఫ్లీ చిక్, కోటా కోచర్, ఐవరీ ఎలిగన్స్, బ్రీజీ థ్రెడ్స్, వివిడ్ బ్లూమ్స్ వంటి థీమ్‌ల యొక్క క్యూరేటెడ్ పాలెట్, ఈ కలెక్షన్. ఈ క్యూరేటెడ్ కలెక్షన్ కాకుండా, చీరలు, చురీదార్ సెట్‌లు, డ్రెస్‌లు, కుర్తాలు, కఫ్తాన్‌లు, లెహంగాలతో కూడిన ఆలోచనాత్మక శ్రేణి డిజైన్‌లు కూడా ఉంటాయి. రూ.1498 ప్రారంభ ధరతో, వేసవి కలెక్షన్ అన్ని సోచ్ అవుట్‌లెట్‌లలో, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది.

## తూఫాన్ ప్రచారాన్ని ప్రారంభించిన థమ్స్ అప్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్వదేశీ పానీయాల బ్రాండ్ అయిన థమ్స్ అప్, ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌కు తన తాజా ప్రచారంలో భాగంగా 'వరల్డ్ కప్ కా తూఫానీ టూర్'లో భాగంగా తూఫాన్: ది థమ్స్ అప్ బ్రాండ్ ప్రత్యేక చార్టర్డ్ విమానాన్ని ప్రారంభించింది. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ అధికారిక పానీయ భాగస్వామిగా, థమ్స్ అప్ క్రికెట్ ఔత్సాహికులకు ప్రత్యేకమైన విమానంలో వెస్టిండీస్‌కు మరపురాని సాహసయాత్రను ప్రారంభించేందుకు ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తోంది. ఈ థ్రిల్లింగ్ ప్రచారంలో క్రికెట్ స్టార్లు, యువరాజ్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నారు. తూఫాన్‌లో సీటు గెలుచుకునే అవకాశం కోసం థమ్స్ అప్ ప్యాక్‌ని స్కాన్ చేయమని వినియోగదారులను ప్రోత్సహించారు. వినియోగదారులు ఏప్రిల్ 30 వరకు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకుని ఈ పోటీలో పాల్గొనవచ్చు.

## 631 మంది విద్యార్థులకు 17 గైర్హాజరు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 10 వ తరగతి పరీక్షలకు శనివారం 631 మంది విద్యార్థులకు గానూ 17 మంది గైహాజరయ్యారు. అవనిగడ్డలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య స్కూల్, ఎన్.ఆర్.ఐ వికాస్ స్కూల్స్‌లో 10 వ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మంగళవారం పరీక్షలు జరుగుతున్న నాచురల్ సైన్స్ (ఎన్.ఎస్) పేపర్‌కు మొత్తం 631 మంది విద్యార్థులకు గానూ 17 గురు విద్యార్థులు పరీక్షలకు గైహాజరైనట్లు ఎం.ఇ.ఒ ఎన్ శివశంకరరావు తెలిపారు. ఎన్.ఆర్.ఐ వికాస్ స్కూల్‌లో 230 మంది విద్యార్థులకు గానూ 227 మంది హాజరై ముగ్గురు గైహాజరు కాగా, శ్రీ చైతన్య స్కూల్189 మంది విద్యార్థులకు గానూ 186 మంది హాజరుకాగా, ముగ్గురు గైహాజరు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 212 మంది విద్యార్థులకు గానూ 201 మంది విద్యార్థులు హాజరై 11 మంది గైహాజరైయ్యారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు రూ.10,000ల జరిమానా



**గన్నవరం, మార్చి 26, మేజర్ న్యూస్ :** గన్నవరం లో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయిాం అస్మి ఐ.పి.ఎస్, గన్నవరం డిఎస్పీ జయ సూర్య యొక్క అదేశాల పై గన్నవరం వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకుల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వాసా పెద్ది రాజు, వారి సిబ్బంది. ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను గన్నవరం మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఇద్దరి వ్యక్తులకు ఒకొక్కరికి రూ.10,000ల చొప్పున జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భముగా గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వాసా పెద్ది రాజు మాట్లాడుతూ ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబ డిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది, కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలియచేశారు.

# మండల టీడీపీ నేతలు మూకుమ్మడి రాజీనామా

జనసేన పార్టీకి వ్యతిరేకం కాదు..

పొత్తు ధర్మం పాటిస్తాం..

గెలిసే అభ్యర్థికే టిక్కెట్ ప్రకటించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ నేతలు పార్టీ పదువులకు మూకుమ్మడి రాజీనామా చేశారు. పొత్తులలో భాగంగా మంగళవారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు సీటు కేటాయించకపోవడంతో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నేతలు సమావేశమై నిర్ణయం తీసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పొత్తుల్లో భాగంగా తాము జనసేన పార్టీకి వ్యతిరేకం కాదని, కూటమిలో ప్రకటించే సీటును గెలుపు ప్రతిపాదికన ఆలోచించి ఇరుపార్టీల అధ్యక్షులు మరొక మారు సర్వే చేయించి అవనిగడ్డ సీటు ప్రకటించాలని కొల్లూరి విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీ అసమర్థత వల్ల ప్రతిపక్ష పార్టీ పోరాటాల వల్ల మండలి బుద్ధప్రసాద్‌కు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని, పొత్తు ధర్మాన్ని మనసా, వాచా గౌరవిస్తున్నామని, ఇక ముందు కూడా అదే బాటలో నడుస్తామన్నారు. 2019 ఎన్నికల్లో ఇరు పార్టీలు వేరు వేరుగా పోటీ చేయడం వల్ల ఇక్కడ పార్టీకి నష్టం జరిగిందని, ఆ నష్టాన్ని భర్తీ చేసుకుని విజయ దుందుబీ మోగించే ప్రయత్నంలో సరైన అభ్యర్థిని ప్రకటించకపోవడం తెలుగుదేశం పార్టీ అభిమానులను, కార్యకర్తలను తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు. రాజకీయ దురందరుడు, మచ్చలేని మంచి నాయకుడు, జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు ఈ నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, కేవలం పొత్తు ధర్మం వల్ల మండలి పేరు పరిశీలనకు రాకపోవడం ఈ నియోజకవర్గ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని మరొక సారి నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గెలుపు విషయంలో పునః పరిశీలన చేయాలని కోరారు. నియోజకవర్గానికి సీటు ప్రకటించే విషయంలో ప్రస్తుత తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నటువంటి మండలి బుద్ధప్రసాద్‌కు పార్టీ అధిష్ఠానం నుండి ఇప్పటి వరకు కనీస సమాచారం రాకపోవడంపై తెలుగుదేశం శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో మనస్థాపానికి గురైన అవనిగడ్డ మండలంలోని తెలుగుదేశం నేతలు తమ పార్టీ పదవులకు రాజీనామాలు చేసి మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి పంపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కర్రా సుధాకర్, అశ్వరావుపాలెం గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బండె కనకదుర్గ, మాదివాడ లక్ష్మీ తులసీ, విశ్వనాధపల్లి పాప, సనకా అన్నపూర్ణమ్మ, మట్టా నారాయణమ్మ, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, అడపా శ్రీనివాసరావు, యలవర్తి ఆది, బచ్చు రఘునాథ ప్రసాద్, బచ్చు పున్నయ్య, లుక్కా శ్రీనివాసరావు, చెన్ను గాంధీ, కంచర్ల ఆనంద్, మాదివాడ కుటుంబరావు, కటికల బాలాజీ, అశ్వరరావుపాలెం, వేకనూరు గ్రామ పార్టీ అధ్యక్షులు, దాసినేని శ్రీనివాసరావు, మాదివాడ రత్నారావు, బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, బచ్చు మల్లిఖార్జునరావు, బూత్ ఏజెంట్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యార్లగడ్డ గెలుపు కోరుతూ కాశీలో పూజలు



**గన్నవరం, మార్చి 26, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజక వర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు భారీ మెజార్టీతో విజయం సాధించాలని, చంద్రబాబు సీఎం కావాలని కాంక్షిస్తూ టీడీపీ నాయకులు కాశీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామానికి చెందిన ధూళిపాల దేవేంద్రరావు ఆధ్వర్యంలో 40 మంది టీడీపీ కార్యకర్తలు కాశీ వెళ్లి కాశి క్షేత్రంలో టీడీపీ గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వగ్రామానికి తిరిగివచ్చిన నాయకులు యార్లగడ్డ వెంకట్రావును మంగళవారం విజయవాడలోని కార్యాలయంలో కలిసి కాశీ ప్రసాదం, దేవుని ప్రతిమ ను అందించి కాశీ నుంచి తెచ్చిన స్వామివారి శేషవస్త్రంతో సన్మానించారు. టీడీపీ నాయకుల అభిమా నానికి యార్లగడ్డ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పూజ కార్యక్రమము లో ఆలూరి సతీష్, దూళిపాళ్ల నాని, సోమేశ్వరరావు, గుజ్జర్లపూడి బాబురావు, గొద్దల్ల రామారావు, చప్పిడి రమేష్, కొండేటి శ్రీనివాసరావు, సాతులూరి కోటేశ్వర రావు, షేక్ లాల్ బాషా, షేక్ నబీ , బెజవాడ రామకృష్ణ ఉన్నారు.

## ఉపకులపతిని కలిసిన కేయూ పూర్వ విద్యార్థులు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘ నేతలు మంగళవారం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ని కలిశారు. పూర్వ విద్యార్థుల సంఘం భవిష్యత్ లో చేపట్టబోయే కార్యక్రమాలు గురించి చర్చించారు. త్వరలో కృష్ణా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, దానికి సహకరించాలని ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి కోరారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి కలసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.శోభన్ బాబు, విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల విభాగం సమన్వయకర్త డా ఎం శ్రావణి, ఇంజనీర్ బసవేశ్వర బాబు, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు ఎండీ నురుద్దీన్ యుసఫి, చాట్ల సురేష్, పోతన ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ జయంతి సందర్భంగా లక్ష్మీ అష్టోత్తర పారాయణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** లక్ష్మీ జయంతి సందర్భంగా మచిలీపట్నం లో ఫాల్గుణ పౌర్ణమి రాత్రి పూట యతిరాజ భవనం పక్కన వేయి మంది మహిళలు లక్ష్మీ అష్టోత్తర పారాయణ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల దేవస్థానం ధర్మప్రచారిణి జొన్నలగడ్డ మాధవి ని ఘనంగా సత్కరించారు.

## కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారు శిక్షార్హులు

మొబైల్ కోర్టులో నమోదయిన 22 కేసులు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ సర్కిల్ 2 కార్యాలయంలో జరిగిన మొబైల్ కోర్టులో 22 కేసులు నమోదు అయ్యాయి. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి మంగళవారం జరిగే మొబైల్ కోర్టులో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి బి.విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం ఉదయం రోడ్డు పైన చెత్త వేసినందుకు, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టినందుకు సర్కిల్-2 పరిధిలో ఉన్న శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 22 కేసులపై విచారణ జరిపి రూ. 5410. జరిమానా విధించారు.

ఒకసారి జరిమానా విధించాక రెండోసారి కూడా ఆ తప్పు చేస్తే కఠినంగా చర్యలు తీసుకొని లైసెన్స్ కూడా రద్దు చేస్తామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. అంతేకాకుండా ప్రజలు కానీ వ్యాపారస్తులు కానీ రోడ్లపై చెత్త వేసినా, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టినా, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్-2 డాక్టర్ వి రామ కోటేశ్వరావు, సానిటరీ సూపర్వైజర్-2 కె ఆర్ నవకిశోర్, సానిటరీ సూపర్వైజర్ -4 మాకినేని రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## గన్నవరంలో టీడీపీలోకి కొనసాగుతున్న చేరికల పరంపర



**గన్నవరం, మార్చి 26, మేజర్ న్యూస్ :** అవినీతి, అరాచక పాలనపై సమర శంఖం పూరిస్తూ, గన్నవరం నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎన్నికల ప్రచారంలో వేగంగా దూసుకుపోతున్న గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బి.జె.పి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు నాయకత్వాన్ని బలపరచి ఆయనవెంట నడిచేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా రోజురోజుకు తెలుగుదేశం పార్టీలోకి చేరికలు ఉధృతంగా జరుగుతున్నాయి. కాగా గన్నవరంలో టీడీపీ గ్రాఫ్ భారీగా పెరిగింది. అయితే గన్నవరంలో చారిత్రాత్మకంగా బలంగా ఉన్న టీడీపీ ఊపు ఊపుతోంది. 2019 ఎన్నికల్లో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, యార్లగడ్డను తమ అభ్యర్థిగా ప్రకటించిన నాటినుండి గన్నవరంలో ఆపార్టీ రూపు పూర్తిగా మారిపోయింది. ఈ ప్రాంతంలో తన శాశ్వత ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా ఇటీవల జరుగుతున్న పరిణామాలు టీడీపీకి లాభదాయకంగా మారుతున్నాయి. గన్నవరంలో టీడీపీ, జనసేన, బి.జె.పి పొత్తు ఉత్కంఠ రేపుతోంది, పార్టీలోకి ప్రముఖుల చేరికలు ఊపందుకున్నాయి. ఇదే క్రమంలో ఈరోజు ఉదయం విజయవాడ లో ఆర్టీసీ కాలనిలో గల యార్లగడ్డ ఐకాన్ బిల్డింగ్ లో ఉంగుటూరు మండలం వెల్దిపాడు గ్రామానికి చెందిన గన్నవరం మార్కెట్ యార్డు డైరెక్టర్, వైసీపీ బూత్ కన్వీనర్ బొకినాల కిరణ్ కుమార్, ఆయన ఆధ్వర్యంలో వైసీపీ బూత్ మెంబర్ మట్ట మునిస్వామి, కాటూరి మహేష్, వైసీపీ బూత్ మెంబర్ చందాని దుర్గారావు, బొకినాల చిన్న పిచ్చయ్య, విశ్వనాథపల్లి సుబ్బు, జంపన పోతరాజు, దేవరపల్లి లాజర్, బొకినాల ప్రభాకరరావు, బొకినాల దిలీప్ కుమార్, బొకినాల ఇద్దయ్య, కలపాల పవన్ కుమార్, బొకినాల ఆశీర్వాదం, బొకినాల రాజశేఖర్, బొకినాల రాజారావు, కొక్కిలిగడ్డ మోశారావు, బొకినాల బాల శంకర్, మరో 50 మంది వెల్దిపాడు గ్రామస్తులు వైసీపీ నుంచి టీడీపీలో చేరగా, వారికి గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి గా రావడం తక్షణ అవసరమని ఆయన తెలిపారు. పతనమైన ఆర్థిక వ్యవస్థ, వ్యవస్థల విధ్వంసం, పారిశ్రామిక ప్రగతి, మెరుగైన సంక్షేమం లాంటి సమస్యలను సరిచేసి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలంటే నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్నందున నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ విలువైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో తెలుగుదేశం, జనసేన, బి.జె.పి కూటమిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. వైసీపీలోని ప్రముఖ నాయకులు వైఎస్ఆర్‌సీపీకి రాజీనామా చేయడంతో వైసీపీకి గోరంగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. వారి అనుచరులతో కలిసి టీడీపీలో చేరాలని వారు నిర్ణయించుకోవడం, వైఎస్సార్‌సీపీపై పెరుగుతున్న నైరాశ్యాన్ని, ఈ ప్రాంతంలో టీడీపీ స్థితిని బలోపేతం చేయడాన్ని సూచిస్తుందని ప్రముఖులు విశ్లేషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు బొకినాల నాగేశ్వరరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు మన్నార్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు న్యాయం చేస్తాం



పెదకాకాని మేజర్ న్యూస్ : తాము తిరిగి రాష్ట్రంలో అధికా రంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు తగిన న్యాయం చేస్తామని పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు ప్రతిపక్షం కావాలని వాలం టీర్లపై కక్ష కట్టి వారిని నానా ఇబ్బందులు పెడుతూ అనరాని మాటలు అంటున్నారని ఇది సరైనది కాదని ఆయన అన్నారు మంగళవారం మండల కేంద్రమైన పెద్దకాకానిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ శ్రీకాళహస్తి టిడిపి అభ్యర్థి సుధాకర్ వాలంటీర్లను స్లీపింగ్ సేల్స్ గా అభివందించటం ఎంతవరకు సబబు అని అన్నారు అసలు స్లీపింగ్ సేల్స్ అంటే ఒక ప్రాంతంలో నేరం చేసి మరో ప్రాంతానికి వెళ్లి తలదాచుకునే నేరస్తులని వారితో వాలంటీర్లను పోల్చడం హేయమైన చర్యని ఆయన అన్నారు ఎన్నికల నియమావళిని అతిక్రమించారని తప్పుడు ఫిర్యాదులతో పెదకాకాని మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సస్పెండ్ చేయించిన 42 మంది వాలంటీర్లకు అధికారం రాగానే న్యాయం చేస్తామని వారి సస్పెన్షన్ ఎత్తివేసి వారికి తిరిగి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆయన అన్నారు ప్రజలకు అవినీతిరహిత పాలన అందించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలో వాలంటీర్లు కీలకంగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎక్కడ అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో ముందుంటు న్నారని అలాంటి వారి పట్ల తెలుగుదేశం పార్టీ కక్ష పెంచుకోవడం సరైనది కాదని ఆయన అన్నారు.

## జరుగుతున్న యుద్ధంలో విజయం పేదలదే

### పొన్నూరు వైసీపీఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ



పెదకాకాని మేజర్ న్యూస్ : రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల యుద్ధం పేదలకు పెత్తందారులకు మధ్య జరుగు తున్న యుద్ధం అని ఈ యుద్ధంలో అంతిమ విజయం పేదలదేనని పొన్నూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పథకానిలో తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన అంబటి మురళీకృష్ణ గడపగడపకు వెళ్లిగత ఐదు సంవత్సరాలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పేదలకు జరిగిన మేలును వివరిస్తూ వారి ఆశీర్వాదాన్ని కోరారు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలుచేరాయని ప్రజలు తనకు సమాధానం చెప్పడం చూస్తుంటే జగనన్న ప్రభుత్వం పేదల సమస్యలు పరిష్కరించడంలో సఫలీకృతమైందని అన్నారు ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి జగనన్న ప్రభుత్వం అత్యధిక మెజార్టీతో అధికారంలోకి రావాలని అక్కడ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి పొన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆయన కోరారు తొలుత పాతూరు బండ్లమూడి వారి పేట నుండి ప్రచారంప్రారంభించడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు పఠాన్ మస్తాన్ ఖాన్ అంబటి మురళీకృష్ణను తన ఇంటికి ఆహ్వానించి దుస్సాల్వతో సన్మానించి పూలదండలతో సత్కరించారు గెలుపు మనదేనని ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో పెదకాకాని జడ్పిటిసి గొల్ల జ్యోతి మండల పరిషత్ అధ్యక్షులు తుళ్ళి మిల్లి శ్రీనివాసరావు ఎంపీటీసీ గుల్జార్ బేగం యాడ్ డైరెక్టర్ బందెల ఉదయ శంకర్ వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ సుంకర కృష్ణారెడ్డి ఆలపాటి రాఘవ కోటిపల్లి విజయబాబు భాను తదితరులు పాల్గొన్నారు

## పార్వతీదేవి అమ్మవారికి సహస్రనామ అష్టోత్తర పూజ



పెదకాకాని మేజర్ న్యూస్ : శ్రీ పుష్పాద్రి లక్ష్మీ నృసింహ క్షేత్రం, లక్ష్మీ నరసింహపురం, గుంటూరులో మెయిన్ చేసి ఉన్న శ్రీ పార్వతీ దేవి అమ్మవారికి లక్ష పుష్పాలతో సహస్ర నామ అష్టోత్తర పూజ కార్యక్రమం కన్నుల పండుగ శాస్త్రంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు లక్ష్మీదేవి పుట్టినరోజు సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం అమ్మవారికి అభిషేకం, సహస్ర కమలతో అర్చన ఉదయం 8గః జరుగుతుంది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## వైసీపీ పొన్నూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా కొల్లేరు శ్రీనివాసరావు



పొన్నూరు మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా కొల్లేరు శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కరిం చారు. పలువురు ఆయనను పూలమాలలు దృశ్యాలు వాళ్ళతో ఘనంగా సత్కరికి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాట్లాడుతూ బలహీనవర్గాల సమస్యల మీద పూర్తి అవగాహన ఉన్నటువంటి నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను తన వాగ్దాటితో ప్రజల్లోకి తీసుకొని వెళ్ళినటువంటి నాయకుడు, పార్టీ ఏ బాధ్యత అప్ప చెప్పినా ఒక క్రమశిక్షణ కలిగిన కార్య కర్తగా పని చేసినటువంటి కొల్లేరు శ్రీనివాసరావుకు ఇటువంటి పదవి దాకటం ఎంతో గర్వకారణం అన్నారు . ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించినటువంటి గౌరవ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, పొన్నూరు శాసనసభ్యులు కిలారి రోశయ్య లకు ఆయన హృదయపూర్వక నమస్కారములు తెలియ చే శారు. ఒక సమ ర్థవంతమైన నాయకుడిగా బీసీల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి వా టిని పరిష్కరించే దిశగా తాను ప్రయత్నం చేయగలనని ఆశిస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రావి ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి పని చేస్తాం



పొన్నూరు మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి కట్టుబడి పనిచేసిన పొన్నూరు నియోజకవర్గం మాజీ సమన్వయకర్త రావి వెంకట రమణకు సర్వేల ఆధారంగా తిరిగి ఆయనను పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించబోతున్నారన్న సమ యంలో సామాజిక సమీకరణాల పేరిట వేరొక వ్యక్తిని పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా పంపడంతో రావికి జరిగిన అన్యాయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకుడు తజ్ముల్ బేగ్ ఇంటి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైయస్సార్సీపి నాయకులు మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావం నుండి రావి వెంకటరమణ పొన్నూరు నియోజకవర్గ సమన్వయ కర్తగా, గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా, కృష్ణ గుంటూరు జిల్లాల కోఆర్డినేటర్‌గా పనిచేయడంతో పాటు పొన్నూరు నియోజకవర్గంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి పిలుపును జండా ఆవిష్కరణ కార్యక్రమం దగ్గర నుండి ప్రత్యేక హెూదా నిరసన కార్యక్రమాల తో పాటు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రను జయప్రదం చేయటంలో కీలకపాత్ర వహించగా 2014లో పొన్నూరు అభ్యర్థిగా ఓడిపోయినప్పటికీ నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని కార్యకర్తలకు నాయ కులకు అండగా నిలు స్తూ పార్టీని బలోపేతం చేయడం తో పాటు పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేశారని వారు పేర్కొన్నారు. అప్పటి శాసనసభ్యుడు ధూళి పాళ్ల నరేంద్ర కుమార్ కు వ్యతిరేకంగా నీరు చెట్టు, గ్రావెల్ తవ్వకాల అవినీతిపై పోరాటం, పార్టీకి చెందిన మైనార్టీ నాయకుడి కేబుల్ ను తెదేపా బలవంతంగా లాక్కునగా దానిపై న్యాయపరమైన పోరా టం చేయటంలో రావి వెంకటరమణ ముందుకు సాగార న్నారు. ఈ క్రమంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లో ఉండగా ఇక్కడ శాసనసభ్యుడు ధూళిపాల నరేంద్ర కుమార్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంతోపాటు రౌడీషీట్లు తెరవటం ,జిల్లా బహిష్కరణ చేయడం వంటివి చేసినప్పటికీ వారందరికీ అండగా నిలుస్తూ మనోధైర్యాన్ని ఇచ్చిన ఏకైక నాయకుడు రావి వెంకటరమణ అని వారు పేర్కొన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో సామాజిక సమీకరణాల పేరిట వేరొక వ్యక్తికి ప్రకటించినప్పటికీ అతని గెలుపుకు రావి వెంకటరమణ నాయకత్వంలో కృషి చేశామన్నారు. గతంలో 25 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ నాయకుల అరా చకాలకు అక్రమ కేసులకు ఓర్చుకొని నిలబడిన వైఎస్ ఆర్సిపి కార్యకర్తలు నాయకుల కు వైఎస్ఆర్సిపి అభ్యర్థి గెలుపొందినప్పటికీ గత ఐదేళ్లు నిరాశే మిగిలింది అన్నారు. గత 25 ఏళ్లుగా పడ్డ కష్టాలు తిరిగి మొదల య్యాయన్నారు. వైయస్సార్ సిపి అభ్యర్థి గెలుపుకు కృషి చేసినప్పటికీ గెలిచిన అభ్యర్థి తిరిగి అదే పార్టీ కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయించడంతో పాత కథ తిరిగి మొదలైందన్నారు. ఇన్ని అరాచకాలు తమపై జరుగుతు న్న పార్టీ గౌరవాన్ని కాపాడటం కోసం ఎక్కడ పార్టీ కి వ్యతిరేకంగా తాము రోడ్డు ఎక్కటం గానీ నిరసనలు గానీ చేయలేదన్నారు. తమ నాయకుడు రావి వెంకటరమణ నియోజకవర్గంలోకి రాకుండా నిబద్ధతతో పార్టీ ఎమ్మెల్యే ఉండగా తాను రాకూడదని ఎక్కడ తలుదూర్చిన దాఖ లాలు లేవన్నారు. తిరిగి 2024 ఎన్నికల సమీపిస్తుం దటతో గత రెండేళ్లుగా వస్తున్న సర్వేల ప్రకారం తిరిగి రావి వెంకటరమణ కు సీటు ఇస్తే గెలుపు ఖాయమని సర్వేలు బహిర్గతం చేయగా, పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా రావి వెంకటరమణకు సీటు కేటాయింపు జరుగుతుందని ఆశతో ఉన్న నాయకులు కార్యకర్తలకు నిరాశ మిగిలిందన్నారు. నియోజకవర్గానికి ఎవరికీ తెలియని, గుర్తింపు లేని వ్యక్తిని పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా పంపడంతో తాము ఖంగు తిన్నామన్నారు. నాలుగు రోజుల క్రితం పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసిన తామంతా రావి వెంకటరమణను కలిసి తమ కష్ట నష్టాలు తెలిసిన మీరు ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి మేమంతా కట్టుబడి పని చేస్తామని ఆయన ఇంటికి వెళ్లి కలవడం జరిగిందన్నారు. దీంతో సోమవా రం రావి వెంకటరమణ పొన్నూరు కు రావడం జరిగిం దని వారు పేర్కొన్నారు. ఇక్కడి వైఎస్ఆర్సిపి పార్టీ నాయ కులు కార్యకర్తల ను కలిసిన ఆయన వారికి ఏ అన్యా యం జరిగినా నేను తోడుంటానని హామీ ఇవ్వడంతో పాటు త్వరలో అందర్నీ కలుపుకొని బూత్ కమిటీ సభ్యు లు, నాయకులు, కార్యకర్తల తో మాట్లాడి కార్యచరణను నిర్ణయించి సరైన నిర్ణయం తీసుకొని ముందుకు సాగు తామని తెలిపారని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో మా నాయకుడు రావి వెంకటరమణ ఏ నిర్ణయం తీసుకు న్నా తామంతా కట్టుబడి పని చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తజ్ముల్ బేగ్, షేక్ సుల్తాన్,గేరా సుబ్బయ్య, విజయబాబు, షేక్ వాహిదుల్లా, శివరామకృష్ణ ,కటికల చంద్రకుమార్, మురళీకృష్ణ సిహెచ్ శ్రీనివాసా చారి ,అక్కి బుల్లయ్య, టి గోవర్ధన్ పాల్గొన్నారు.

## పొన్నూరు వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు వనిత క్లబ్, స్వర్ణపురి కపిల్స్, గుంటూరు జాగృతి, తెనాలి ఆంధ్ర ప్యాలెస్ ఈ నాలుగు క్లబ్బుల ఆధ్వర్యంలో గుంటూ రు అరండల్ పేట ఏడవ లైన్లో ఉన్న మోహన రంగనాథ స్వామి టెంపుల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా జోన్ చైర్ పర్సన్ భవిరిశెట్టి శ్రీదేవి వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ జయ శ్రీ అలాగే వాసవి స్వర్ణపురి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ పి, రామకృష్ణ పొన్నూరు బాపూజీ హిందీ విద్యాలయం ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు. రానున్న కాలంలో అనేక సేవా కార్యక్రమములు చేపట్టడం జరుగుతుం దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు క్లబ్బుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంపు



పొన్నూరు మేజర్ న్యూస్ : పట్టణంలోని భవిత కేంద్రం లో మంగళ వారం ఫిజియో థెరపీ క్యాంపు జరిగింది. డాక్టర్ జి. ప్రియదర్శిని పాల్గొని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. క్రమం తప్పకుండా చిన్నా రులకు ఫిజియోథెరపీ చేయించాలని ప్రభుత్వం అం దిస్తున్న ఉచిత ఫిజియోథెరపీని తల్లిదండ్రులు తప్పని సరిగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. సిబ్బంది బి విజయ కుమారి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## న్యాక్ పనులను త్వరితగతిన

# పూర్తి చేయండి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఏప్రిల్ చివరి వారంలో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేటెడ్ కౌన్సిల్ (న్యాక్) పీర్ కమిటీ పర్యటన జరగనుందని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు. మంగళవారం డైక్మన్ ఆడిటోరియంలో అధికారులు, అధ్యాపకులు, ఉద్యోగులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో వీసి మాట్లాడుతూ గడచిన రెండేళ్ల పైగా న్యాక్ పనులను వర్సిటీ చేపట్టిందని, అప్ప టినుంచి విడతల వారీగా ఆయా పనులను పూర్తి చేసుకుంటూ వస్తుంద న్నారు. ఇప్పటివరకు విశ్వవిద్యాలయం 80 శాతం పనులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన 20 శాతం పనులు కూడా పూర్తిచేసి న్యాక్ పీర్ కమిటీ పర్యటనకు సంసిద్ధం కావాలని ఆదేశించారు. మిగిలి ఉన్న ఈ క్రమంలో విభాగాధిపతులు, ఇంజనీరింగ్ సిబ్బంది వారికున్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్సిటీ ఇప్పటికే సెల్ఫ్ స్టడీ రిపోర్టు (ఎస్ఎస్ఆర్) పంపిందని పేర్కొన్నారు. ఈ దఫా న్యాక్ కమిటీ డ్యూయల్ మోడ్ లో రానున్నట్లు పేర్కొన్నారు. అందులో దూరవిద్య కేంద్రం ప్రత్యేక విజిట్ జరగనుందని సూచించారు. న్యాక్ పర్యటనకు సంబంధించి ప్రతి అధ్యాపకుడు, ప్రతి ఉద్యోగి తమ వంతు బాధ్యతగా వారికి కేటాయించిన బాధ్యతలను నిర్వర్తించి న్యాక్ సిద్ధమవ్వాలని సూచించారు. సెల్ఫ్ స్టడీ రిపోర్ట్ కు కేటాయించి 700 మార్కులకు దరఖాస్తు చేసుకున్నామని న్యాక్ కమిటీ వర్సిటీకి వచ్చి 300 మార్కులకు పరిశీలన చేయనుందని పేర్కొన్నారు. వర్సిటీ విభాగాధిపతులు బాగా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. తద్వారా వర్సిటీ ఉత్తమ ర్యాంకు సాధించేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పీర్ కమిటీ పర్యటనలో 7 కేటగిరీలుగా పరిశీలన చేయనుంది. వాటిల్లో కోర్సులు,సిలబస్, టీచింగ్,లెర్నింగ్ ప్రాసెస్,దూర విద్యా కేంద్రం,రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్,ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ,ఇన్నోవేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్,ల్యాబ్స్, స్టూడెంట్ సపోర్ట్ సర్వీసెస్, గవర్నమెంట్ విధివిధానాల అమలు,నాయకత్వ లక్షణాలు,నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అమలు,బెస్ట్ ప్రాక్టీసెస్ వంటి అంశాలను ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా పరిశీలిస్తారని సూచించారు. ఇప్పటివరకు ఐక్యు ఏసి విభాగం న్యాక్ పర్యటన ఉన్న సమయంలోనే పనిచేస్తుందని ఇకపై రెగ్యులర్ విభాగాల మాదిరిగానే పనిచేయాలని ఆదేశించారు. న్యాక్ పీర్ కమిటీ పర్యటనకు వచ్చినప్పుడు విశ్వవిద్యాలయం గురించే మాట్లాడాలని,ఉన్నది ఉన్నట్టు చెప్పాలని సూచించారు. విశ్వవిద్యాలయం కు నాక్ లో మంచి గ్రేడ్ వస్తే రాష్ట్రంలో రెండవ అతిపెద్ద విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఆ దారులు వేసామని రాగల మూడు వారాలు విశ్వవిద్యాలయ కుటుంబానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, న్యాక్ కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యాకోలే,అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ గోపికృష్ణ, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య స్వరూపారాణి, ఆచార్య ప్రమీల రాణి ,ఆచార్య శ్రీనివాసరెడ్డి,ఆచార్య సిద్దయ్య,ఆచార్య గంగాధర్ రావు,ఆచార్య జాన్సన్, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ బట్టు నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు,కోఆర్డినేటర్లు, డైరెక్టర్లు,విభాగాధిపతులు, అధ్యాపకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



## నేషనల్ లెవెల్ హ్యాకథాన్ ప్రొటోటైప్ కంపిటేషన్‌లో ఆర్.వీ.ఆర్, జే.సీ.కి అవార్డు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఏ ఐ (ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్) అన్ని రంగాల్లో సరికొత్త నాంది పలుకుతున్న తరుణంలో, అంధత్వ సమస్య పరిష్కార దిశగా, ఏ ఐ టెక్నాలజీ సహాయంతో సరికొత్త మార్గం చూపడంలో తమ కళాశాల విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం గర్వకారణమని ఆర్.వి.ఆర్, జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల చిత్తూరులోని ఐ ఐ టి – శ్రీ సిటీ లో నిర్వహించిన "నేషనల్ లెవెల్ హ్యాకథాన్ ప్రొటోటైప్ కంపిటేషన్" లో స్థానిక ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్& మిషెన్ లెర్నింగ్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్న జీ.యెన్.వి నీహార్ చౌదరి, జోసెఫ్ ప్రేమ్ ఇరువురు విద్యార్థులు " నేత్ర దర్శన్ " అనే పేరుతో జరిపిన ప్రొటోటైప్ ప్రదర్శనకు ప్రథమ స్థానంలో బహుమతిని సాధించి, 25 వేల రూపాయల నగదు పురస్కారాన్ని కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ సోమవారం బహుమతి అందుకున్న విద్యార్థులను అభినందించారు. " జి – 20 " చెరువే లక్ష్యంగా దేశంలోని వివిధ కళాశాలల్లో నిత్యం పరిశోధనలు జరుగుతున్న తరుణంలో, జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు అవార్డు లభించడం ఆనందదాయకమని, ఇది తమ కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యా బోధనకు, పరిశోధనల ప్రోత్సాహకానికి నిదర్శనమని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ అంధత్వ సమస్యను పరిష్కరించటానికి గతంలో వచ్చిన వివిధ పరికరాలకు భిన్నంగా తమ కళాశాల విద్యార్థులు తయారు చేసిన పరికరం ఏ ఐ టెక్నాలజీ సహకారంతో, కళ్లజోడుకు అమర్చిన మైక్రో కెమెరాలు ముందున్న ప్రతికదలికలను, వస్తువులను, వాటి స్థితిగతులను గుర్తించి, బోన్ కండెక్షన్ టెక్నాలజీతో శబ్ద తరంగాల ద్వారా నేరుగా మెదడుకు సమాచారాన్ని చేరవేయడటమే కాకుండా, ముందున్న డాక్యుమెంట్లను కూడా చదివి అవసరమైన వాడుక భాషలోకి దానిని అనువదించి స్పష్టమైన సమాచారాన్ని అందించే విధంగా పరికరాన్ని తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల సి ఎస్ సి (ఏ ఐ & ఎమ్ ఎల్) విభాగాధిపతి డా .జి . రామమోహన్ బాబు, కళాశాల ఐ టి బి ఐ కో–ఆర్డినేటర్ డా: ఎమ్ వి పి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి వలస పర్వం!



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపిలో వలసపరం జోరు అందుకుంది. రోజు రోజుకి నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయి. గుంటూరు తూర్పు 12వ వార్డులోని ముస్లిం నాయకులు గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నజీర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. 12వ వార్డు కి చెందిన వైసిపి నాయకులు సయ్యద్ అలీ, డౌన్ రిజ్వాన్, ఆటోనగర్ సత్తార్, బాబు, సలాం, ఆరిఫ్, రఫీ, తోపాటు దాదాపు 200 పైగా కుటుంబాలకు చెందిన వారు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నసీర్ మాట్లాడుతూ నేనెప్పుడూ మీ మనిషిని. మైనారిటీల సమస్యలు పరిష్కారానికి కృషి చేసేవాణ్ణి, 2019లో ఓటమి చెందిన ఐదు సంవత్సరాలు జనంలో ఉండి గుంటూరు తూర్పు నియోజకవర్గం ప్రజల సమస్యల కోసం పోరాడి వైసిపి ఎమ్మెల్యే మెడలు వంచి సమస్య పరిష్కారం అయ్యేవరకు నిలబడ్డాను. భవిష్యత్తులో మీరు సహకరించి ఓటు వేసిన నన్ను గెలిపిస్తే ఇదే తరహాలో మీకు సేవ చేస్తాను. గత ప్రభుత్వాల్లో గుంటూరు తీర్పు నియోజకవర్గం లో గెలిచిన ప్రతి ఎమ్మెల్యే తూర్పు నియోజకవర్గానికి ఏదో ఒక అభివృద్ధి చేశారు. కానీ గత 10 సంవత్సరాలుగా వైఎస్సార్సీపీ నుండి గెలిచిన ఎమ్మెల్యే ముస్తఫా గుంటూరు తూర్పు నియోజకవర్గం ముస్లిం మైనారిటీలకి ఏం చేశాడు ఒక లక్ష రూపాయలు పెట్టి నియోజక అభివృద్ధికి ఏం పని చేయించలేని ఎమ్మెల్యే ఈరోజు వచ్చి ఓట్ ఎలా అడుగుతాడన్నారు. అంజుమన్ కమిటీలో ఎమ్మెల్యే, వారి కుటుంబం చేసేకి దోపిడీని ఇప్పటికైనా అరికాడుదాం. ఈ వైసీపీ అరాచక ప్రభుత్వంలో మైనార్టీల కుటుంబాలకు ఎటువంటి న్యాయం జరగలేదు. ఒక పేద మైనారిటీ కుటుంబంలో ఆడపిల్లకి పెళ్లి చేయడానికి దుల హం పథకం పెట్టి ఆ పేద మైనార్టీ కుటుంబం కష్టం లేకుండా చేసింది చంద్రబాబు గారి ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో మైనారిటీలకు అందాల్సిన పథకాలు ఏమయ్యాయని అని ప్రశ్నించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజల కోసం ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండి వారి సమస్యలు తీర్చడానికి కృషి చేస్తా అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక సెక్యులర్ పార్టీ బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు ఎల్లప్పుడు తోడుగా ఉండేది చంద్రబాబు నాయుడు. ఇప్పుడు మనకి వచ్చిన ఎంపీ అభ్యర్థి పెమసాని చంద్రశేఖర్ మైనార్టీలకు నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి పథంలో ఎలా తీసుకువెళ్లాలి అని ఆలోచించే వ్యక్తి ఇటువంటి అభ్యర్థి మనకు దొరకడం మన అదృష్టం రాబోయే రోజుల్లో బడుగు బలహీన మైనార్టీ వర్గాలు మహిళలు ఇళ్లల్లో నుండే రోజువారీ సంపాదనతో ఎలా అభివృద్ధి చెందాలో ఒక ప్రక్క ప్రణాళికతో ముందుకొచ్చిన వ్యక్తి. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైన ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను పార్లమెంట్ అభ్యర్థి అయిన పెమ్మసాని చంద్రశేఖర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



## టీడీపీ ఆధ్వర్యంలో
## ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం

**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం–జనసేన –బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ 4,5,20,21 వార్డులకు చెందిన ముస్లిం మైనార్టీ సోదరులు, మహిళలతో మార్కెట్ సెంటర్ లో గల జెండా చెట్టు వద్ద మంగళవారం జరిగిన ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో 4,5,20, 21 వార్డులకు చెందిన మైనారిటీ ప్రజలు తమ సమస్యలను నరేంద్ర కుమార్ దృష్టికి తీసుకురావడం జరిగింది. వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు దుల్హన్ పథకం క్రింద డబ్బులు ఇచ్చారు. కానీ ఈ ప్రభుత్వంలో పదవ తరగతి పాస్ అయి ఉంటేనే పథకం వర్తిస్తుందని అర్హులైన అందరికి ఈ పథకాన్ని దూరం చేయడం జరిగింది. ఇమామ్ లు, మోజాంలకు జీతభత్యాలు, మసీదుల రిపేర్లకు డబ్బులు, రంజాన్ తోఫా, అబ్దుల్ కలాం విదేశీ విద్య, మైనార్టీ కార్పొరేషన్ లోన్లు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం లో ఇచ్చిన పింఛన్లు కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని ఒకరి పేరు మీద రెండు లేక మూడు మీటర్లు ఉన్నాయని పెన్షన్లను తొలగించడం జరిగింది. మరలా తిరిగి తీసివేసిన పింఛన్లు మాకు ఇప్పించవలిసిందిగా కోరారు. వార్డులలోని మైనారిటీ నిరుపేదలకు అర్హత కల్గిన వారికి ఇల్లు స్థలాలు ఇప్పించాలని, సొంత స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోవడానికి సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కోరారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ముస్లిం మైనారిటీ ప్రజలకు, మహిళలకు హామీ ఇచ్చారు. నరేంద్ర కుమార్ మాట్లాడుతూతెలుగుదేశం హయాంలో 200 ఉన్న పెన్షన్ ను ఒక్కసారిగా 2000 చేశా మన్నారు. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 3000 పెన్షన్ ఇస్తానని ఐదు సంవత్సరాలలో దశలవారీగా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్‌ను ఒక్కసారిగా 4000 ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రశాంతతకు నిలయమైన పొన్నూరు పట్టణంలో యువతను గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు చేసి వారి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇలాంటి వాటికి పూర్తిగా అడ్డుకట్ట వేసి వాటిని నిర్మూలిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ, మండల తెలుగుదేశం–జనసేన– పార్టీల నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ముస్లింలు, ముస్లిం మహిళలు, ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వైసీపీ అవినీతిలో కూరుకుపోయింది



## టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్

**కృత్తివెన్ను మార్చి 26 మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని ఆ పార్టీని సాగనంపాల్సిన సమయం వచ్చిందని పెడన నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం నిడమర్రు పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ప్రజలు ఆలోచించాలని కోరారు. ముందు చూపుతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రి స్థానంలో ఉంచేందుకు అందరూ అహర్నిశలు కష్టపడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి వెళ్ళి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని మీరందరూ మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీని అందించాలని అభ్యర్థించారు. కాగిత కృష్ణ ప్రసాద్ కు స్థానిక ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్, బిజెపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పడవల శ్రీరామ కొండలరావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఒడుగు తులసిరావు, ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, జనసేన పార్టీ మండల కన్వీనర్ పాశం నాగమల్లేశ్వరరావు, నాయకులు కూనసాని చిన్న, శ్రీనివాస్ రావు, చేకూరి భాస్కరరావు, నెక్కంటి భాస్కరరావు, నడకుదుటి ఆంజనేయులు, చెన్నకేశవరావు, బస్వాని బంగారు రాజు, బోర్ర ఏడుకొండలు, యాదవ రెడ్డి కొండ, దాసరి ఆదినారాయణ, బాలజేసు, పుప్పాల చిట్టిబాబు, పాలపర్తి ప్రకాష్, తాతాజీ, రావూరి తాతాజీ, తమ్ము మురళి, సురగాని బ్రహ్మం, జన్యువులు శ్రీనివాసరావు, కొప్పర్తి శ్రీరామూర్తి, బత్తుల పూర్ణ చంద్రారావు, బాల ఏసు,అడ్డాల చంద్రశేఖర్, కొప్పినేని అదిశేషు, ఇంటి కిరణ్, ఎలుగుబంటి కృష్ణ, ప్రత్తిపాటి రామాంజనేయులు, నెల బాలుడు, ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధి అధికారులతో కమిషనర్ సమీక్ష



**నందిగామ, మార్చి 26, మేజర్ న్యూస్:** స్పెషల్ చీఫ్ సెక్రెటరి, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశముల మేరకు పట్టణంలోని బాబు జగజ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్ నందు మునిసిపల్ కమిషనర్ కె. హేమమాలిని అధ్యక్షతన సమావేశ నిర్వహించారు. 10 సచివలయములకు సంబంధించిన నోడల్ ఆఫీసర్లు, వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, వార్డు ఎమినిటీస్ సెక్రటరీలు, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు వారికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా, ఆర్సి టెస్ట్లు, వార్డులలో కాలువలు శుభ్రపరచుటకు, భవన నిర్మాణముల వద్ద ఉండునటువంటి వేస్ట్ ను ఎప్పటికప్పుడు తొలగించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా, అనుమతులు లేకుండా నిర్మించు చున్న భవన యజమానులకు బిల్డింగ్ రూల్స్‌లోని నియమ నిబంధనల ప్రకారము తగు చర్యలు తీసుకొనవలసినదిగా, ప్రస్తుతము ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోయున్నందున ఎక్కడ కూడా ఎన్నికల ప్రవర్తనా నియ మావళికి విరుద్ధముగా పనులు జరుగకుండా పర్యవేక్షించవలసినదిగా ఆదేశించారు. ఇంటి పన్ను, నీటి పన్ను పై ప్రజలకు అవగాహన కల్పించి సదరు పన్నులు కట్టించవలసినదిగా ఆదేశించారు. ఈ సమావేశంనకు మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. ఫణి శ్రీనివాసరావు వారు, శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాధం, నోడల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామ నామస్మరణతో మన జీవితాలు సుందరమయం



**కంచికచర్ల మార్చి 26 మేజర్ న్యూస్ :** శ్రీరాముని ఆరాధన ద్వారా మన జీవితాలు సుందరమయం చేసుకోవాలని, ధర్మానికి, న్యాయానికి, నీతికి, మంచికి, మర్యాదకు, విలువలకు, నైతికతకు నిలువుటద్దం శ్రీరాముడు అని జీయర్ పరంపరలోని అష్టాక్షరి స్వామి తెలిపారు. కంచికచర్ల లో నూతనంగా పూర్తి రాతి కట్టడంతో నిర్మాణం పూర్తిగావించుకున్న శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి దేవస్థానములో విగ్రహ ప్రతిష్టామహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలలో మంగళవారం అష్టక్షరి స్వామీజీ పాల్గొని భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. రామాయణం వ్యక్తి యొక్క విధులు, హక్కులు సామాజిక బాధ్యతలను చర్చిస్తుందని, ధర్మం, ధార్మిక జీవనాన్ని వివరిస్తుందన్నారు. శ్రీ మహా విష్ణువు యొక్క ఏడో అవతారంగా రాముని అవతారమని చాలా పురాణాలు పేర్కొన్నాయి. విష్ణువు యొక్క పరిపూర్ణమైన అవతారం రాముడు అని కూడా అంటారు. హిందువులకు శ్రీరాముడు అత్యంత పూజనీయుడన్నారు. త్రేతాయుగంలోని దుష్ట శక్తులను అంతం చేయడానికే శ్రీరాముడు భూమిపై జన్మించారన్నారు. ఎంతో వ్యయప్రాసలకోర్చి, అంతటి మహిమాన్వితుడైన శ్రీరాముని ఆలయం సర్వాంగ సుందరంగా పునర్నిర్మాణం గావించుకోవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. ఆలయానికి విచ్చేసిన అష్టాక్షరి స్వామికి ఆలయ పూజారులు స్వాగతం పలికారు.

మంగళవారం ఆలయంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, క్షీరాదివాసం, ఆదివాసాంగ హోమం, సామూహిక లక్ష్మీ కుంకుమార్చన, అగ్నిఆరాధన, చతుర్వింశతి, కుంభారాధన, కుంభాభిమర్శన, మహాశాంతి హోమం నీరాజనం ఘనంగా జరిగాయి. ఆగమప్రవర శ్రీమాన్ బృందావనం ప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో, శ్రీమాన్ ఆగమప్రవర శ్రీ భాష్యం వెంకటరామ శేషభట్టర్ (తారంబాబు) వారి నేతృత్వమున సమర్థులైన ఋత్విక్ వరేణ్యుల సహాయ సహకారములతో ప్రత్యేక పూజలు, హోమాలు వేదమంత్రోచ్ఛారణల మధ్య నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. వందలాదిగా దంపతులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయంలో ప్రతిష్టించనున్న మూలవిరాట్ విగ్రహాలకు, ధ్వజ స్తంభానికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ ఎత్తున అన్న సమారాధనకు చురుకుగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. భక్తులు ధ్వజస్తంభ, స్వామివార్ల ప్రతిష్టా కార్యక్రమాలలో విరివిగా పాల్గొని, స్వామిని దర్శించి, తీర్ధ ప్రసాదములను స్వీకరించి అన్నసమారాధనలో పాల్గోని తరించగలరని ఆలయ అభివృద్ధి కమిటి విజ్ఞప్తి చేసింది.

## వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలి

### అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి



**మైలవరం, మేజర్ న్యూస్ :** వాలంటీర్లపై హేయమైన విమర్శలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బే షరతుగా క్షమాపణలు చెప్పాలని వైఎస్ఆర్సిపి మైలవరం నియోజకవర్గ పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకట నలో డిమాండ్ చేశారు. కోవిడ్లను సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ లు అందించిన వాలంటీర్లను ఉగ్రవాదులు, జిహాదీలు, స్లీపర్ సెల్స్‌తో పోల్చటం దుర్మార్గమన్నారు. రూ. 5వేలతో నిస్వార్ధంగా సేవలందిస్తున్న వాలంటీర్లు కించపరిచే విధంగా మాట్లాడటం తెలుగుదేశం పార్టీ నాయకులకు చెల్లింది అన్నారు. మహిళల అదృశ్యానికి వాలంటీర్లు కారణమని తెదేపా నాయకులు ఆరోపణంలో వాస్తవం లేదన్నారు. వాలంటీర్లను చూస్తే చంద్రబాబుతో పాటు తెలుగుదేశం పార్టీ నేతలు గుండెల్లో రైళ్లు పెరుగెడుతున్నాయని దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ కూడా నోరు అదుపులో పెట్టుకోవాలని హితవుపలికారు.

## ఇఫ్తార్ విందులో దుబాయ్ కరిముల్లా



**నందిగామ, మార్చి 26, మేజర్ న్యూస్ :** ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా కి సోమవారం సాయంత్రం విభరింతలపాడు ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లిం జమాత్ కోసం గత సంవత్సరం రంజాన్ తోఫా, మసీదు ఆధునికరణ, పలు సమస్యలు ముస్లిం చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆర్థికంగా చేయూతను అందించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు కృషిచేసిన దుబాయ్ కరీముల్లా ని ప్రత్యేకంగా అభినందించారు. మత గురువులచే ప్రత్యేక ప్రార్థనలు జరిపి కృతజ్ఞతలు తెలియజేశారు. దుబాయ్ కరీముల్లా మాట్లాడుతూ మీకు ఎటువంటి అవసరం వచ్చిన నేనున్నాను అన్న భరోసా కల్పించారు. అలాగే అక్కడ ఉన్న వారంతా మీతోనే మా ప్రయాణం అంటూ మీ మాటే మా శిరోధార్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యాకూబ్ అలీ,మసీదు పెద్దలు, గ్రామ పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకు వెళ్తున్న తెలుగు తమ్ముళ్లు



**కంచికచర్ల, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పిలుపునిచ్చారు. కంచికచర్ల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో స్థానిక వసంత కాలనీ నందు శంఖారావం కార్యక్రమాన్ని టిడిపి నాయకులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన పార్టీ లు పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సూపర్ 6 మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి బలపరిచిన నందిగామ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిని తంగిరాల సౌమ్యతో పాటు విజయవాడ పార్లమెంట్ టిడిపి జనసేన బిజెపి బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని) వీరి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోగంటి అన్నారు కార్యకర్తలు నాయకులు సమిష్టి కృషితో వారికి అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేయాలన్నారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గేలవాలని స్థానిక నాగలక్ష్మి అమ్మవారి గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోగంటి బాబు, సీనియర్ తెదేపా నాయకులు గుర్రం రామకృష్ణ తాడపనేని లక్ష్మణరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు ,మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు వార్డు మెంబర్ గుత్త ఓంకార్, గూడవల్లి గణేష్, జనసేన నాయకులు తోట ఓంకార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రొంపిచర్ల శ్యాము షేక్ రఫీ, నాగుల్ మీరా ,మస్తాన్ ఇమ్రాన్,బాజీ,తోట మల్లికార్జునరావు, కేబుల్ ప్రసాద్, నాగవరపు స్వామి, తాళ్లూరి జాలయ్య, రంగిశెట్టి నరసింహారావు, మేడి అక్కరావు,నన్నపనేని వెంకటరామయ్య, గుత్తా రమేష్, కోపూరు ఫణి కుమార్, నందిగామ నియోజకవర్గ ఐటీడీపీ నాయకులు భాగవతుల ప్రదీప్ తదితర టిడిపి, జనసేన,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3వ వార్షిక జాతీయ స్థాయి వ్యాపార ప్రణాళిక పోటీ




**తుళ్లూరు మేజర్ న్యూస్ :** 3వ వార్షిక జాతీయ స్థాయి వ్యాపార ప్రణాళిక పోటీ, 2024 గ్రాండ్ ఫైనల్, అవార్డు వేడుకను మంగళవారం విఐటి-ఏపి స్కూల్ ఆఫ్ బిజినెస్, ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సంయుక్త సహకారంతో విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. మన దేశం యొక్క అభివృద్ధికి ఉద్దేశించబడిన సృజనాత్మకత, వ్యవస్థాపకత, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించే లక్ష్యంతో వికసిత్ భారత్ ఏ 2047 అనే థీమ్ తో ఈ కార్యక్రమం జరిగింది. వి-లాంచ్ పాడ్ 2024 లో భారతదేశం అంతటా ఐఐటిలు, ట్రిపుల్ఐటిలు, ఐఐఎంలు, ఎన్ఐటిలు, ఇతర ప్రతిష్టాత్మక సంస్థల తో సహా 72 విశ్వవిద్యాలయాలకు చెందిన 650 జట్లు పాల్గొన్నాయి. ఇన్నోవేషన్ ఇన్ టెక్నాలజీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హెల్త్‌కేర్ అండ్ అగ్రికల్చరల్ అడ్వాన్స్‌మెంట్‌లు, డిజిటల్, ఎన్విరాన్‌మెంటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అనే ప్రధాన అంశాలలో ఈ వ్యాపార ప్రణాళిక పోటీ జరిగింది. ఈ పోటీలో విజేతలుగా నిలచిన జట్టులకు రూ.3 లక్షల విలువైన బహుమతులు అందించారు. గ్రాండ్ ఫినాలే లో ట్రిపుల్ ఐటీ -ఢిల్లీ, ఐఐటి - ఖరగ్‌పూర్, రేవా యూనివర్సిటీ, విఐటి -వెల్లూర్, విఐటి - ఏపి, ఆర్విఆర్ - జెసి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరు, అదానీ యూనివర్సిటీ అహ్మదాబాద్,, కర్పగం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కోయంబత్తూర్ తమ ట్రాక్‌లలో విజేతలుగా నిలిచాయి. అవార్డు ప్రదానోత్సవంలో, విఐటి -ఏపి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్‌ను ప్రోత్సహించడానికి విశ్వవిద్యాలయం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. యువ పారిశ్రామికవేత్తలకు ఆర్థికంగా, సాంకేతికంగా విఐటి -ఏపి విశ్వవిద్యాలయం అందిస్తున్న మద్దతును తెలియచేసారు., పేటెంట్ ప్రచురణలు, పరిశోధన ర్యాంకింగ్‌లలో విశ్వవిద్యాలయం సాధించిన విజయాల గురించి వివరించారు. విఐటి -ఏపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ పారిశ్రామికవేత్తల ప్రయాణంలో ఆవిష్కరణల ఆవశ్యకతను నొక్కిచెప్పారు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వైఫల్యాలతో నిరుత్సాహపడకుండా వాటి నుండి నేర్చుకోవాలని సూచించారు. రవి ఈశ్వరపు వైజాగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ వ్యవస్థాపక ప్రయాణం చాలా సవాలుతో కూడుకున్నదని, సొంత కుటుంబం నుండి కూడా చాలా ప్రతిఘటనను ఎదుర్కోవలసి ఉంటుందని పేర్కొన్నారు. అయితే సవాళ్లు ఉన్నప్పటికీ, విజయవంతం కావాలంటే వ్యవస్థాపకత పట్ల మక్కువ కలిగి ఉండాలి. డాక్టర్ ఆర్ సుజాత (వాధ్వాని ఫౌండేషన్ ప్రిన్సిపల్ ఎంటర్‌ప్రెన్యూర్ ఎడ్యుకేషన్) మాట్లాడుతూ వాధ్వాని ఫౌండేషన్ 19 దేశాలలో యువ పారిశ్రామికవేత్తలకు మూలధన వ్యయం, శిక్షణా కార్యక్రమాల అందిస్తున్న సహకారం గురించి మాట్లాడారు. విద్యార్థుల్లో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించడంలో విఐటి - ఏపి విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని వీఐటీ-టీబీఐ డైరెక్టర్ డాక్టర్ ఎ బాలచంద్రన్ అభినందించారు. డాక్టర్ అమీత్ చవాన్ (డైరెక్టర్ - ఐఐఈసి ) మాట్లాడుతూ వీఐటీ-ఏపీ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేషన్ ఫౌండేషన్ (వీటీబీఐఎఫ్) ద్వారా ఇంక్యుబేటర్లకు అందించిన సహాయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషా శేషాద్రి (కన్వీనర్, వి-లాంచ్ పాడ్ 2024), డాక్టర్ అరుణ్‌కుమార్ శివకుమార్ (వీఐటీ-ఏపీ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ఐ/సీ), విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే జగన్





**నందిగామ, మార్చి 26, మేజర్ న్యూస్:** పట్టణంలోని మెయిన్ బజార్ 5 వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి.. ప్రతి గడపకు తిరుగుతూ, ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే.. ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది.

నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం- డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసాము. బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం, నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లేఅవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశాం.. నాడు -నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం అన్నారు. నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే ఉంటాను. నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



### వీవీఐటీలో భరతనాట్యం చిత్ర బృందం సందడి

**పెదకాకాని మేజర్ న్యూస్ :** యువ నటీ నటులు సూర్యతేజ ఏలే, మీనాక్షి గోస్వామి హీరో హీరోయిన్లుగా కెవిఆర్ మహేంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న హాస్య కథ చిత్రం భరతనాట్యం. ఈ చిత్రం ఏప్రిల్ ఐదున విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృంద సభ్యులు చిత్ర ప్రచారంలో భాగంగా వి వి ఐ టి కళాశాల సందర్శించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వివిఐటి ప్రిన్సిపాల్ పై మల్లికార్జునరెడ్డి, హీరో సూర్య తేజ,హీరోయిన్ మీనాక్షి,డైరెక్టర్ మహేంద్ర చిత్ర నటీనటులు పాల్గొన్నారు. హీరో సూర్య తేజ మాట్లాడుతూ, చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆసక్తికర కథాకథనంతో హాస్య ప్రధానంగా ఈ చిత్రాన్ని రూపొందించారని తెలిపారు. డైరెక్టర్ మహేంద్ర మాట్లాడుతూ, ఈ చిత్రం విభిన్నమైన కథతో రూపొందించబడినదని ఏప్రిల్ 5న విడుదల కానున్న ఈ చిత్రాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం చిత్ర బృందం విద్యార్థులతో కలిసి నృత్యాలు సెల్ఫీలతో సందడి చేసింది.

### ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నలుకుర్తి రమేష్ ఎన్నిక కావడంతో ఘనంగా సన్మానించారు. శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు తన కార్యాలయంలో మంగళవారం ఎస్.సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శుభ సందర్భంగా దుసాలువాతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. పార్టీ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేసి మరిన్ని ఉన్నతమైన పదవులను అదిరోహించాలని సింహాద్రి అన్నారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ నలకుర్తి ఫృద్వీరాజ్, నాగేశ్వరరావు, గరికిపాటి కృష్ణారావులతో పాటు పలువురు పాల్గొని అభినందించారు.

## ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** తూర్పు నియోజకవర్గం టీయస్టీయూసీ అధ్యక్షులు రాయవరపు అశోక్, మామిలు దాసు ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ కార్మిక శాఖ మంత్రి టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. అనంతరం కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర టీయస్టీయూసీ అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొని మాట్లాడుతూ కింజరాపు అచ్చెన్నాయుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కార్మికుల పక్షాన ఉన్నత పదవులు అధి రోహించాలని బెజవాడ దుర్గమ్మ శ్రీ కనకదుర్గమ్మ తల్లిని వేడుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్టీయూసీ ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, నూతక్క రామ్మోహన్, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొకర అదిబాబు, రాష్ట్ర ముఠా కార్మిక నాయకులు లింగంపల్లి మోహనరావు, దావత రమేష్, టీఎన్టీయూసీ భవన నిర్మాణ కార్మిక నాయకుడు కలగంటే మల్లిబాబు, టీఎన్టీయూసీ తూర్పు నియోజకవర్గం ఉపాధ్యక్షులు లింగంగుంట్ల బాలచంద్ర, కార్యనిర్వాన కార్యదర్శి పరిమిట్ల దుర్గారావు వారిది ఆటో స్టాండ్, వారిది ఆటో స్టాండ్ ప్రధాన కార్యదర్శి వేముల శ్రీను. కోశాధికారి కుమార్. కార్యదర్శి సుబ్బారావు. సలహాదారులు వేముల శివయ్య తదితరులు పాల్గొన్నారు

# కోల్డ్ స్టోరేజీ పసుపు రైతుల ఆశలు ఆవిరి అవుతున్నాయా

దుగ్గిరాల, మేజర్ న్యూస్ :దుగ్గిరాల గ్రామంలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ లో అగ్ని ప్రమాదం జరిగి రెండు నెలల పైబడినప్పటికీ పసుపు రైతులకు తగిన న్యాయం జరగనందున రైతుల ఆశలు ఆవిరి అవుతున్నట్లుగా తెలుస్తుంది. అగ్ని ప్రమాదం జరిగిన ఈనాటి వరకు ఎంక్వయిరీ కమిటీ రిపోర్టు అందించకపోవడంలో ఆంతర్యం ఏమిటి. ప్రస్తుతం పసుపు ధర 14 వేల రూపాయలు పైబడి పలుకుతుండగా రైతు ఏమేరా నష్టపోయిందనేది అంచనా వేయకపోయినా లక్షలాది రూపాయలు నష్టపోయినట్లుగా రైతులు లబోదిబోమంటున్నారు .డబ్బును యాజమాన్యం చెల్లించే విధంగా ఆదుకోవాలని, రైతులు మొరపెట్టుకుంటూ రెవెన్యూ కార్యాలయం ఎదుట పది రోజులు పైబడి దీక్షలు ,ధర్నాలు చేసిన ఫలితం శూన్యం. ఈలోగా ఎన్నికల నగర కూయడంతో దీక్షలు వదిలి ఎవరి గూటిలో వారు కూర్చుని లోలోన మదన పడక తప్పేదేముందనే బాధను వ్యక్తం చేస్తున్నా.రు .అయితే కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం మాత్రం రైతులకు ఇన్సూరెన్స్ బాండ్లు రెన్యువల్ చేయకపోవడంలోనే ఎంతో మర్మం ఉన్నదనే భావన. రైతులు నోట వెంట వినబడుతుంది. గత దశాబ్దం కాలము నుండి కోల్డ్ స్టోరేజీలో కుదువ పెట్టుకున్నా రైతులు ఉన్నారని, ఆ రైతులకు సంబంధించిన పసుపు బస్తాలకు ఇన్సూరెన్స్ చేశారా లేదా కూడా తెలియదని రైతులు లోలోన మదన పడుతున్నారు . అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతాంగమునకు నష్టపరిహారం అందే ఆలోచనలు లేకనే కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతుల ఆశలు ఆవిరి అవుతున్నాయనే వాదన వినపడుతుంది. కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం చోటు చేసుకున్నదని ,తద్వారా లక్షలాది రూపాయలు నష్టపోవాల్సి వస్తుందనే. మాటలను. కక్కలేక మింగలే. కున్నారు. స్టోరేజ్ యాజమాన్యం మితిమీరిన పోకడ వల్లనే పసుపు ధరలు పెరిగిన సమయంలో స్టోరేజ్ వద్దకు వెళ్లిన రైతన్నలకు కుంటి సాకులు చెప్పు, కొదువ పెట్టిన బస్తాలను తరలించే ప్రయత్నంలో రైతును త్రిప్పి పంపడం లోనే యాజమాన్యం సుఅర్థం చేసుకోలేక. పోయామంటున్నారు. లిఫ్ట్ పని చేయలేదని, మురా కార్మికులు లేరని, అన్నారని తాము దాచుకున్న పసుపు బస్తాల వద్దకు వెళ్లనివ్వకుండా యాజమాన్యం అడ్డగించి ఏవేవో మోసపూరిత మాటలతో వెనుకకు పంపడం వల్లనే ఈనాడు లక్షలాది రూపాయలు వరకు నష్టపోవాల్సి వచ్చిందని అంటున్నారు .చేతికి వచ్చిన డబ్బు అగ్నికి దగ్గం కావడం అనే మాటను తట్టుకోలేక రైతులు మన సుల్లో దాగివున్న ఆశలను సజీవంగా వదులుకుం టున్నారు. ఎన్నో ఆశలకు ఎన్నో రకాల ప్రయాసల కు ఓర్చి పసుపు పంటను స్టోరేజీ యాజమాన్య మును నమ్మి ,నిలువ చేస్తే, నిలువునా ముంచి వేయడంతో ఆశలు ఆవిరి కాకుండా ఉంటాయా అంటూ లోలోన బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదను గా ఎన్నికల గంట మ్రోగడంతో సుమారు 40 కోట్ల రూపాయల సొమ్ము స్టోరేజ్ యాజమాన్యం నిర్లక్ష్యానికి బూడిద అవడంతో 300 మంది పైబడి రైతుల రాతలు ప్రశ్నార్థకంగా మారనున్నాయి.

# కూలీల ఆటోను ఢీకొన్న ట్రాక్టర్ పదిమందికి గాయాలు

పెదనందిపాడు మేజర్ న్యూస్ : పెదనందిపాడు మండలంలోని పాలపర్రు గ్రామ శివారులో కోల్డ్ స్టోరేజీ వద్ద కాకుమాను మండలంలోని అప్పాపురం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఉదయాన్నే సెనగ పీకేందుకు పాలపర్రు వెళుతుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ను ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న వ్యవసాయ కూలీలకు పది మందికి గాయాలు అయ్యాయి . క్షతగాత్రులను అంబులెన్స్ సహాయంతో గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్‌కు తరలించారు. క్షతగాత్రులను ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బాలసాని కిరణ్ కుమార్ , తెదేపా ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బి



రామాంజనేయులు పరామర్శించి వారికి ధైర్యాన్ని తెలిపారు. క్షతగాత్రులకు ఐదు లక్షల నష్టపరిహారాన్ని అందించి ఒకరికి ఉద్యోగం కల్పించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. మానవత్వం చాటుకున్న పెదనందిపాడు ఎస్సై రాజ్ కుమార్ పెదనందిపాడు మండలం పాలపర్రు కోల్డ్ స్టోరేజ్ దగ్గర జరిగిన ఘటనలో అంబులెన్స్ రావడం ఆలస్యం అవ్వడంతో గాయాలైన వృద్ధురాలని పెదనందిపాడు ఎస్సై రాజ్ కుమార్ తన సొంత కారులో పెదనం దిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. గ్రామస్తులు అంతా ఎస్సై రాజ్ కుమార్ ను అభినందించారు.

# జగన్మోహన్ రెడ్డి గెలుపుకై క్రైస్తవ సమాజం ఐక్యతతో కృషి



గుంటూరు, మేజర్ న్యూస్ : భారతదేశ చరిత్రలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో క్రైస్తవుల యొక్క అభివృద్ధి అభ్యున్నతికి ఎనలేని కృషిచేసి క్రైస్తవులకు సముచిత స్థానం కల్పించి క్రైస్తవుల ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి క్రైస్తవుల రక్షణ మరియు వారి యొక్క అభివృద్ధికి పునాదులు వేసి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు రానున్న ఎన్నికల్లో వారి గెలుపుకై కృషి చేసేందుకు ఆంధ్రప్రదేశ్లోని క్రైస్తవ సమాజమంతా ఐక్యతతో ఏకతాటిపైకి వచ్చి కృషి చేస్తుందని ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ ఆంధ్రప్రదేశ్ వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి డాక్టర్ పోలే ముత్యం పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి క్రైస్తవులకు ప్రత్యేక స్థానం కల్పించి వారి యొక్క అభివృద్ధికి అవసరమైన అన్ని అంశాలను కూడా పరిగణలోకి తీసుకొని వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. వాటిలో ముఖ్యంగా క్రైస్తవ మందిరాల నిర్మాణం, కోసం ఆర్థిక సహాయం, పాస్టర్ల కు నెల పెన్షన్ క్రైస్తవ సమాధుల తోటల ఏర్పాటు మరియు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పిల్లలకు ఉన్నత విద్య బోధన అందించేందుకు అవసరమైన అన్ని అంశాలను కూడా అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్న జగన్మోహన్ రెడ్డి మాత్రమే సామాజిక న్యాయానికి సరైన నిర్వచనం చెప్పగల నాయకుడని అన్నారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా వెలివాడలకు చెందిన లక్షలాది మంది దళిత పిల్లలకు ప్రపంచ స్థాయి విద్యను, అందులోను ఆంగ్ల మాధ్యమంలో అభ్యసించగలుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక శ్మశాన వాటికలు ఏర్పాటు చేయడం ద్వారా తరతరాల దళితుల ఆత్మగౌరవ సమస్యను పరిష్కరించిన అణగారిన వర్గాల ఆత్మ బంధువుగా సీఎంపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. అనేక పథకాల ద్వారా నేరుగా ఆర్థిక లబ్ది చేకూర్చుతూ అన్నిరంగాల్లో దళితులను బలోపేతం చేశారని స్పష్టం చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీ, నా మైనారిటీ అనే నినాదంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో సామాజిక సాధికారిత సవ్యంగా అమలవుతోందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యంగా గుంటూరు పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గంలోని వైసీపీ అభ్యర్థుల విజయానికి క్రైస్తవులంతా ఏకతాటి పైకి వచ్చి మరల జగన్మోహన్ రెడ్డి నీ ముఖ్యమంత్రి చేసే వరకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఎం జోసఫ్, జోనల్ ఇన్చార్జి కేజే విక్టర్ పాల్, రాష్ట్ర కార్యదర్శి కె భక్త పాల్, కృష్ణా జిల్లా కార్యదర్శి పి జాకబ్ కుమార్, కొదమల ఎలైజా, డొక్కా సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు సాయం చేయడం అంటే అల్లా కి సేవ చేయడమే

గుంటూరు, మేజర్ న్యూస్ : పేదలకు సాయం చేయడం అల్లాకు సేవ చేయడమేనని గుంటూరు తూర్పు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. మంగళవారం సాయంత్రం 12వ వార్డు ముఫ్తి స్ట్రీట్ లో జరిగిన ఇఫ్తియార్ విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు భోజనం వండించి ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు.

## అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి నిఘా కట్టుదిట్టం




జగ్గయ్యపేట, మేజర్ న్యూస్: ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఎన్నికలను నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని. అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి ప్రత్యేక చెక్‌పోస్ట్‌లతో నిఘాను కట్టుదిట్టం చేసినట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. మంగళవారం జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు టోల్‌ప్లాజా సమీపంలోని రామ్‌కో లెర్నింగ్ సెంటర్ సమావేశమందిరంలో ఎన్‌టీఆర్ జిల్లా, సూర్యాపేట జిల్లాల అంతర్రాష్ట్ర సరిహద్దుల సమన్వయ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో రెండు జిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, ఎస్.వెంకటరావు, ఎన్‌టీఆర్ జిల్లా సీపీ కాంతిరాణా టాటా, సూర్యాపేట జిల్లా ఎస్‌పీ బీకే రాహుల్ హెగ్డే, ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్‌తో పాటు సరిహద్దు నియోజకవర్గాల ఆర్‌వోలు, రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, రవాణా, ఐటీ, కమర్షియల్ ట్యాక్స్, జీఎస్‌టీ, అటవీ, బ్యాంకింగ్ తదితర శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు వెంబడి నగదు, మద్యం, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో ఇప్పటికే తీసుకున్న చర్యలు, కొనసాగించాల్సిన చర్యలు, రెండు జిల్లాల మధ్య సమన్వయం, సహకారం తదితరాలపై చర్చించారు.

## రాంకీ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం



చల్లపల్లి మేజర్ న్యూస్ : రాంకీ ఫౌండేషన్ చైర్మన్ ఎంవీ రామిరెడ్డి సమాజానికి అందిస్తున్న విస్తృత సామాజిక సేవలు ప్రశంసనీయమని ఎస్.ఆర్.వై.ఎస్.పీ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు అన్నారు. మంగళవారం చల్లపల్లిలో దివంగత జర్నలిస్ట్ కల్లేపల్లి చంద్ర కుమారుడు కల్లేపల్లి హేమంత్ బీ.టెక్ చదువుకోవటం కోసం రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. జర్నలిస్ట్ చంద్ర మరణంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న హేమంత్ ఆర్థిక పరిస్థితిని రాంకీ ఫౌండేషన్ సీఎస్ఆర్ మేనేజర్ చాట్రగడ్డ మహేంద్రబాబు తమ రాంకీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఎంవీ రామిరెడ్డి దృష్టిలోకి తీసుకొని వెళ్లగా, ఎంవీ రామిరెడ్డి రూ.12వేలు ఆర్థిక సహాయం మంజూరు చేశారు. ఈ సహాయాన్ని ఎస్.ఆర్.వై.ఎస్.పీ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు గోవిందరాజు అశ్విన్ కుమార్ చేతులమీదుగా హేమంత్ మాతృమూర్తి సుధ, సోదరి హరిణిలకు అందచేశారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కళ్యాణం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక అరండల్‌పేట అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవముల భాగంగా మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ, కుంకుమ పూజలు జరిగాయి. శ్రీచక్ర అభిషేకం, లలితా సహస్రనామ పారాయణం, శ్రీ విరుపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతీ మహాస్వామి నిర్వహణలో వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు దంపతులచే కళ్యాణం నిర్వహించారు. విద్యారణ్య భారతీ మహాస్వామి భక్తులకు ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. సువాసినీలకు పసుపు కుంకుమ, వస్త్రాలు అందజేశారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ పర్యవేక్షించారు.

## నేడు రంగస్థల పురస్కారాల ప్రదానం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై కళావిపంచి, ఆరాధన ఆర్ట్స్ అకాడమి, నటరత్న యన్.టి.ఆర్. కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రంగస్థల పురస్కారాల ప్రధానోత్సవ సభ జరుగుతుందని నిర్వాహకులు డి. మల్లికార్జునరావు తెలిపారు. ప్రముఖ రంగస్థల నటులు ఆకురాతి భాస్కర చంద్ర, కత్తి శ్యాంప్రసాద్, డాక్టర్ రాయల్ హరిశ్చంద్ర, షేక్ హుస్సేన్, డాక్టర్ సురభి నిరుపమ, మంగాదేవి లను ప్రముఖ నటుల పుస్కారాలతో సత్కరించనున్నట్లు తెలిపారు. సభానంతరం హర్ష క్రియేషన్స్, విజయవాడ వారిచే ట్రీట్‌మెంట్ హాస్యనాటిక ప్రదర్శన ఉంటుందన్నారు. గురువారం ఆరాధన కె.సి.పి సిమెంట్ వైస్ ప్రెసిడెంట్ వజ్జా మధుసూధనరావుకు వై.కె. నాగేశ్వరరావు స్మారక పురస్కారంతో సత్కరించనున్నట్లు తెలిపారు. సబానంతరం ఆరాధన ఆర్ట్స్ అకాడమి వారిచే క్షేత్రం నాటిక అమృతలహరి థియేటర్ వారిచే కౌసల్య సుప్రజ నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు.

## ప్రచార బ్యానర్ను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది



చల్లపల్లి, మేజర్ న్యూస్ : చల్లపల్లిలో ఎన్నికల కోడ్ను ఉల్లంఘించేలా వైసీపీ ఏర్పాటుచేసిన ప్రచార బ్యానర్ను పంచాయతీ అధికారులు తొలగింపచేశారు. ప్రధాన సెంటర్లో కాంప్లెక్స్ పై ఉన్న ప్రవేటు వ్యక్తుల నిర్వాహణలో ఉన్న హెూర్డింగ్కు "రైతులు కల..నా కల" పేరుతో ముఖ్యమంత్రి ఓరైతుతో దిగిన పెద్ద ప్రచార బ్యానరున్ను మంగళవారం తెల్లవారేసరికి ఏర్పాటుచేశారు. ఉదయాన్నే ప్రచార బ్యానర్ ఏర్పాటుచేసిన విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి పివి. మాధవేంద్రరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ కె.సుధాకర్లు ఎన్నికల నియమావళి ప్రకారం హుటాహుటిన సిబ్బందితో బ్యానర్ను తొలగింపచేశారు

## రానున్న ఎన్నికల్లో వైసిపి దే గెలుపు : సామినేని



జగ్గయ్యపేటమండలం, మేజర్ న్యూస్: తక్కెళ్ళపాడు, అనుమంచిపల్లి, రామచంద్రుని పేట గ్రామాలలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులతో నియోజకవర్గ పరిశీలకులు నూతల పార్టీ హనుమయ్యతో కలిసి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 99 శాతం హామీలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన అన్నారు.

## ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రెంటచింతల మేజర్ న్యూస్ : జెట్టిపాలెం మోడల్ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఎంపీసీ, బై పీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సులో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 28వ తేదీ నుంచి మే 22 తేదీ వరకు ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.200, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఎటువంటి రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

## ఆధునిక వైద్య విధానంలో ఫిజియోథెరపీ చికిత్స పద్ధతికి ఓ ప్రత్యేక స్థానం ఉంది



గుంటూరు, మేజర్ న్యూస్ : కార్పొరేట్ హాస్పిటల్లో సైతం ఫిజియోథెరపీ కై ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. కార్పొరేట్ హాస్పిటల్స్ లో కొందరికి మాత్రమే ఆర్థికపరంగా అందుబాటులో ఉన్నాయి. మంచి అనుభవంతో ప్రాక్టీస్ చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ఫీజులతో గుంటూరు లక్ష్మీపురం నందు అభ్యుదయ డిగ్రీ మహిళా కళాశాల ఎదుట అనిల్ విజయ్ కుమార్ ఫిజియో థెరపీ క్లినిక్ ను నడుపుతున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ విజయ్ కుమార్ పలు అంశాలను విలేకరులకు వివరించారు. ప్రస్తుత ఫిజియోథెరపీ వైద్య విధానంలో అత్యుత్తమ టెక్నాలజీ పద్ధతులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. దీనిలో భాగంగా అడ్వాన్స ట్రీట్మెంట్ లో కైరో ప్రాక్టీస్ అనే పద్ధతి ద్వారా వెన్నెముకను సరిచేసి పూర్తిగా కోలుకునేటట్లు చేయవచ్చని పేర్కొన్నారు. ఆస్ట్రియోపతి అనే విధానం ఈ కైరో ప్రాక్టీస్ విధానం కన్నా అడ్వాన్స్ ప్రక్రియ పద్ధతి అని ఈ చికిత్స విధానం ద్వారా నిద్రలేమి సమస్య, మానసిక ఒత్తిడి, ఆందోళన, మైగ్రేన్, కాలేయ సంబంధ వ్యాధులు తొలి దశలో నయం చేయవచ్చు అన్నారు. మరియు పోస్చర్ కరెక్షన్ ట్రీట్మెంట్ ద్వారా మనిషి నిలబడే పద్ధతిలో ఉండే లోపాలను సరి చేయుటకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ చికిత్స విధానం మా అనీస్ క్లినిక్ లో మాత్రమే అందుబాటులో కలదు. దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, థైరాయిడ్, బిపి మరియు అన్ని రకాల దీర్ఘకాలిక నొప్పులకు ఇంకా దాదాపు 58 రకాల వ్యాధులకు మా క్లినిక్ నందు అత్యుత్తమ ట్రీట్మెంట్ కలదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తింపు గల ఎన్.సి. డి.ఎస్. నివారణలో మా అనిస్ క్లినిక్ లో ఉందని స్పష్టం చేశారు.

## హిందూ ఫార్మసీలో అంతర్ ఫార్మసీ కళాశాలల ఆటల పోటీలు



గుంటూరు,మేజర్ న్యూస్ : స్థానిక అమరావతి రోడ్డునందు కల హిందూ ఫార్మసి కళాశాలలో ఈ నెల 27, 28 తేదీలలో స్పర్థ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలియచేసారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ బుధవారం ప్రారంభం కానున్న స్పోర్ట్స్ మీట్ కు ముఖ్య అతిధిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి వై.వి.ఎస్.బి.జి. పార్థ సారధి మరియు గౌరవ అతిథి గా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్ మెంట్ ఆఫీసర్ జి. వెంకటేశ్వరరావు పాల్గొని ప్రారంభిస్తారు అని తెలిపారు. తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వాలి బాల్, త్రొ బాల్, కబడ్డి, క్యారమ్స్, చెస్ లను ప్రాక్టీసు చేసుకోవటా నికి అవసరమైన గ్రౌండ్, సామాగ్రి, జమ్ మరియు పర్యవేక్షణకు అనుభవజ్ఞుడైన ఫిజకల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సి. హెచ్. అజిత్ బాబు ను నియమించామని తెలియచేశారు. ఆటల పోటీల లో పాల్గొనడం విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడు తుందని అన్నారు. ఈ ఆటల పోటీలకు గుంటూరు, కృష్ణ, ప్రకాశం, బాపట్ల తదితర జిల్లాల లోని 25 ఫార్మసీ కలాశాలల నుండి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొననున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎ. నాగభూషణం తెలియచేసారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ మరియు నగదు బహుమ తులను ఇవ్వ నున్నట్లు తెలియచేశారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిధిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పార్మసి కౌన్సిల్ రిజస్ట్రార్ డాక్టర్ విలియం కారి రానున్నట్లు తెలియచేశారు. ఈ సందర్భంగా అటల పోటీలకు సంభందించిన బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డా. ఎస్. మధుసూదన రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కొండ రవి కుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ. సీతాదేవి, ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సి.హెచ్. అజిత్ బాబు పాల్గొన్నారు.

## టిడిపి జనసేన బిజెపి కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము పర్యటన









నందివాడ మేజర్ న్యూస్ : తమిరిశ గ్రామంలో బాబు ష్యురిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇంటింటికి టిడిపి కార్యక్రమాలు నిర్వహించిన రాము నందివాడ,మేజర్ న్యూస్: మండల పరిధిలోని తమిరిశ గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం కొనసాగించిన గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము కు గ్రామ పొలిమేర వద్ద ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల నాయకులు నాయకులు కార్యకర్తలు. గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా రాము పర్యటించిచారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితెలుసుకుంటూ, సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి రాము వివరించారు. వీధి వీధినా మహిళా సోదరీమణులు మంగళహారతులతో రాముకు స్వాగతం పలుకగా, పూలమాలలు వేస్తూ గ్రామస్తులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతూ, ఆత్మీయ పలకరింపుల మధ్య రాము పర్యట నను కొనసాగించారు. గ్రామ సెంటర్లో సై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పర్యట నను కొనసాగించిన యువత. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వ రరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, దావులూరి సురేంద్ర బాబు, గ్రామ టిడిపి నాయకులు తోట సాయి గంగరాజు, తోట నాగరాజు,డాక్టర్ మాగ ంటి శ్రీనివాస్ ,మద్దాల కరుణాకర్ రావు, జీవరత్నం, తోట వెంకటేశ్వరరావు, కొల్లి పెద్దబా బు, కొల్లి చిన్నబాబు, నిమ్మగడ్డ వెంకట్రావు,బొప్పన సాయి కృష్ణ, బొప్పన పెద్ద బుజ్జి, బుల్లినేని ప్రసాద్,కారే అర్జున్ రావు,యలవర్తి ప్రసాద్,టీడీపీ నాయకులు వాసే మురళి, చాట్రగడ్డ రవి ,సింగాల రాధాకృష్ణ ,కలపాల భద్రం, కొడాలి రామరాజు, ఆరేకపూడి రామశాస్త్రిలు, ఉప్పల వెంకటేశ్వరరావు, తిరుమలరెడ్డి, మద్దాలి ఇసాక్, B జగన్, V నాగరాజు ,గోకవరపు సునీల్ కుమార్ ,అందుగుల్ల యేసువాదం ,ప్రభాకర్ రెడ్డి ,యార్లగడ్డ రవి, కాగరాల సురేష్, రామకూరి సాల్మన్ ,తాతినేని మురళీ కృష్ణ ,యలమంచిలి సతీష్, నాగరాజు, రాధాకృష్ణ, గండేపూడి ప్రసాద్, గుజ్జుల మోజేష్, మసిముక్కు వేణుగోపాల్, మెరుగుమాల లక్ష్మణ రావు ,ఇంటి పరిశుద్ధ రావు, గుడిపూడి పరశురాం, లక్ష్మణరావు,ఎరికిపాటి రత్న ప్రసాద్, రావూరి ఏడుకొండలు, నంబూరి రాకేష్, గంటి సత్యనారా యణ, సింగవరపు ప్రభాకర్,నంబూరి రాకేష్, వీరవరపు వంశీకృష్ణ, కొల్లి రమ్య, సునీత,కర్రీ వెంకటగిరి, కొక్కిలేటి సూరిబాబు, భీమవరపు శ్రీనివాసరావు,పెద్దిరెడ్డి శివరామ ప్రసాద్, రంజిత్, మసిముక్కు కృష్ణ, దుడ్ల ప్రదీప్, జనసేన పార్టీ గుడివాడ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, నాయకులు Y శ్రీనివాసరావు, కొదమల గంగాధర్, బుల్ల కింగ్,ఇమ్మిశెట్టి భాను బిజెపి నాయకులు వాసుపల్లి శ్రీనివాసరావు, త్రినాధ్, గుడివాడ నియో జకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు,తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ హరి హర క్షేత్రం రాతి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం



గుంటూరు,మేజర్ న్యూస్: గుంటూరు పెద్దపలకలూరు రోడ్డులోని రత్నగిరి నగర్ శ్రీ హరిహర క్షేత్రం నందు స్వస్తిశ్రీ చంద్రమానేన శోభకృత్ నామ సంవత్సర పాల్గొన ఫాల్గుణ బహుళ విదియ చిత్తా నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశమున మార్చ్ 27 బుధవారం ఉదయం 9 గంటల 43 నిమిషములకు శ్రీ హరి హర క్షేత్రమునందు దేవతమూర్తుల మరియు రాతి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం జరుగునని అనువంశిక కార్యదర్శి కటారు రవికుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియా తో వారు మాట్లాడారు. ఆ పరబ్రహ్మమైన భగవంతుడు కలియుగంలో ఆర్చా మూర్తిగా మన కోరికలను తీర్చి అనుగ్రహిస్తున్నాడు. శత్రుఘోష నరగోష మొదలగు సకల దోషాలను పోగొట్టే శ్రీ నరసింహ స్వామిగా, సకల సంపదలను ఇచ్చే ఐశ్వర్య ప్రదాత అయిన శ్రీ భవాని శంకర స్వామిగా, ఇష్ట ఐశ్వర్యములను అనుగ్ర హించే ముగ్గురమ్మల మూలపుట్టమ్మ శ్రీ భువనేశ్వరి అమ్మవారిగా, సమస్త కోరికలను తీర్చు హరహర పుత్ర శ్రీ అయ్యప్పగా, గ్రహ దోషాలను పోగొట్టే నవగ్రహ మూర్తులుగా, భయము పోగొట్టి ధైర్యాన్ని ఇచ్చే శ్రీ ఆంజనేయునిగా, సంతాన ప్రదాత శ్రీ నాగేంద్ర స్వామిగా, భూత,ప్రేత, పిశాచాల నుండి రక్షించే దక్షిణ ఖాళీగా ఇలా సకల కోర్కెలను తీర్చే దేవతలను మనం మన అదృష్టం చేత ఒకే చోట ప్రతిష్ట చేసుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రతిష్ట లో ప్రతిరోజు విశేష హెూమాలు, అభిషేకాలు, పూజలు మరియు ఇతిహాస పురాణ ప్రవచనములు జరిగాయని తెలిపారు. కావున ఈ మహోత్సవాలలో పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తగిన సహాయ సహకారాలు అందించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్త కటారు తిరుపతయ్య, స్థలదాత గుంటూరు బలరామిరెడ్డి, అనువంశిక అధ్యక్షులు గుంటూరు సాయి సుభాష్ రెడ్డి, కార్యదర్శి కట్టారు రవికుమార్, ఉపాధ్యక్షులు రాచపూడి సుబ్బారావు, కోశాధికారి నానబాల నగేష్, ఉప కార్యదర్శి గోలి శ్రీనివాసరావు మరియు హరి హర క్షేత్ర కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని పటిష్టవంతంగా అమలు చేయాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలు అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ చాంబర్ లో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్, ఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు తమకు కేటాయించిన విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సీ విజిల్ యాప్ లో అందే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోను నిర్దేశిత సమయంలో హాజరై పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎన్నికల కమిషన్



మార్గదర్శకాలకు అనుగుణంగా పటిష్టంగా అమలు చేయాలని, నిబంధనలు పాటించని రాజకీయ పార్టీల అభ్యర్థులపై కేసులు నమోదు చేయాలన్నారు. బృందం పరిధిలో అనుమతి లేకుండా ప్రచారాలు, ర్యాలీలు చేసినా, అనధికార నగదు తరలించినా వెంటనే కేసులు నమోదు చేయలని, బృందంలో పోలీసు సిబ్బంది మరింత భాధ్యతగా విధుల్లో ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అతిక్రమించిన వారు ఎవరైనా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్దేశిత సెక్షన్ ల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఎక్స్పెండీచర్ టీంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో అక్రమాలను అడ్డుకోవడంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ ముందుండాలని, క్షేత్ర స్థాయిలో ఏ సమస్య ఎదురైనా తక్షణం తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో సెక్టోరల్ అధికారి శ్రీధర్, ఏఆర్ఓలు సునీల్, భీమరాజు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ నాగేంద్ర కుమార్, ఎక్స్పెండీచర్ టీం, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలు పాల్గొన్నారు.

# చీమకు కూడా హాని చేయలేను




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'చీమకుడా హాని చేయడం తెలియని నేను నా ముస్లిం సోదరులను ఎలా ఇబ్బంది పెట్టగలను? పేదరికంలో ఇబ్బంది పడుతున్న ముస్లింలకు ఏ విధంగా సాయం చేయాలన్నదే నా తపన.' అని గుంటూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. చేబ్రోలు మండలంలోని శుద్ధపల్లి నల్లపాడు వీరనాయకుని పాలెం సేకూరు, గరువుపాలెం వడ్లమూడి ప్రాంతాలలో పొన్నూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర తో కలిసి డాక్టర్ పెమ్మసాని మంగళ వారం పర్యటించారు. అనంతరం వడ్లమూడి సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమ ముగింపు సభలో డాక్టర్ పెమ్మసాని ఈ విధంగా మాట్లాడారు.. ముస్లిం ల ఆవేదన చూసి తట్టుకోలేక పోయాను. డా. పెమ్మసాని రెండు రోజుల



క్రితం లామ్ గ్రామంలో టీడీపీలో చేరిన కొందరు వైసీపీ నేతలు మాట్లాడుతూ 'మమ్మల్ని బెదిరిస్తున్నారు అన్న' అని చెప్పారు. ఆ క్షణం నేను ఆవేదన చెందాను. ఆ బాధను నా బాధగా భావించి జగన్ ప్రభుత్వాన్ని తప్పుపట్టాను. అయితే ఆ క్రమంలో కొన్ని మాటలు కొందరు ముస్లిం సోదరులను ఇబ్బంది పెట్టాయని తెలిసింది. నేను చీమకు కూడా హాని చేయకూడదని నమ్మే వ్యక్తిని. అత్యంత పేదరికం ఉన్న వ్యక్తులు ఎవరున్నారని వెతుకుతూ వెళ్లగా, ముస్లీంలు తారసపడ్డారు. ఆ ముస్లింలకు ఇల్లు ఎలా కట్టించి ఇవ్వాలని, ఏవిధంగా సహాయపడగలనని ఆలోచిస్తున్నాను. అలాంటి నేను ముస్లింల మనోభావాలు ఎలా దెబ్బతీయగలను? అయినా నా ముస్లిం సోదరులకు ఇబ్బంది కలిగించింది అనిపిస్తే నా వ్యాఖ్యలను నేను బేషరతుగా ఉపసంహరించుకుంటున్నాను. ఒక నిజమైన నాయకుడు తన ప్రజల కోసం క్షమించమని అడగటానికి వెనకాడకూడదు.' అని వివరించారు. ఒక్క రూపాయీ అవినీతి జరగదు. ఎవరి కష్టం దోచుకోకుండా, ఒక్క రూపాయి అవినీతి జరక్కుండా అభివృద్ధి చేసి చూపించే బాధ్యత నాది. ఏటా రూ. 5 కోట్ల చొప్పున ఐదేళ్లకు రూ. 25 కోట్ల ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులను కూడా కలిపి అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. తాను పనిచేస్తానే తప్ప, ఒకరి కష్టాన్ని దోచుకోవడం చేతకాదని తెలిపారు. జగన్ ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని, మూడు ఎమ్మెల్యే పదవులను పడేసి, బీసీలకు న్యాయం చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. అలాగే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్ల పది నెలల్లో ఈ ప్రభుత్వం పట్టుమని నాలుగు లెఫ్ట్ ఇరిగేషన్లు కూడా నిర్మించలేకపోయింది అన్నారు. వ్యవసాయంపై పూర్తిగా ఆధారపడ్డ ఈ నియోజకవర్గంలో రైతును రోడ్డున పడేశారని తెలిపారు. ఇలా ఏమీ చేతకాని నాయకులు, కుల రాజకీయాలను రెచ్చగొడుతూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని చెప్పారు. మాజీ ఎంపీపీ ఖాదర్ బాషా మాట్లాడుతూ ముస్లింలకు దుల్హన్ పథకం, రంజాన్ తోఫా వంటి అనేక పథకాలను అందించింది టిడిపినే అన్నారు. జగన్ ప్రభుత్వంలో ముస్లింలకు పథకాలని ఎత్తేసి అన్నిటిని నవరత్నాల్లో వెతుక్కోమని చెప్పటం శోచనీయమని తెలిపారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్రానం మార్కండేయులు, జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు తూర్పు నియోజకవర్గం 54వ డివిజన్ నాగరాజు కాలనీ ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక వారికి అందే సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మొహమ్మద్ నసీర్ ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతు రాష్ట్రం తో పాటు గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని పేద,మధ్యతరగతి ప్రజలందరికీ సంక్షేమ పథకాలన్నీ అందాలన్న, కూటమి ప్రభుత్వం ఏర్పడాలని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలుతో ప్రజలకు అండగా ఉంటామని మహిళల కోసం ప్రత్యకంగా 4 సంక్షేమ పథకాలను తీసుకొచ్చామని అవ్వ తాతలకు 4000 రూపాయల పింఛన్ అందజేస్తామని, యువత భవిష్యత్తు కోసం, రాజధాని కోసం ప్రతి ఒక్కరూ ఉమ్మడి పార్టీకి ఓటు వేయాలని తెలియచేసారు ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్ ముప్పవరపు భారతి,సమత,చిట్టెం సింధు, ఆనంద్, మహంకాలి నరసింహరావు,ప్రసన్న కుమార్ గుంటి నరసింహారావు, బొల్లారపు రాజా, దయారత్నం,గోళ్ళ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబటి మురళి ప్రచార షెడ్యూల్ విడుదల



గుంటూరు, మేజర్ న్యూస్: పొన్నూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ బుధవారం షెడ్యూల్ వివరాలు వెల్లడించారు ఉదయం 8.00 గంటలకు.. పెదకాకాని మండలం కాకాని గ్రామంలో రెండవ రోజు తిరిగి ఎన్నికల ప్రచారం లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.00 గంటలకు .. చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెం గ్రామంలో మదన శ్రీధర్ రెడ్డి గ కుమార్తె ,కుమారుని నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమం.లో. పాల్గొంటారు. మధ్యాహ్నం 12:30 గంటలకు.. పొన్నూరు రూరల్ మండలం చింతలపూడి గ్రామంలో తమిర్చి సోమన్న దొర నూతన గృహప్రవేశ కార్యక్ర మానికిహాజరవుతారు. మధ్యాహ్నం 1.00 గంటలకులి. పొన్నూరు రూరల్ మండలం కట్టెంపూడి గ్రామంలో వరాల శెట్టి శ్రీనివాసరావు దశదిన కర్మ లో పాల్గొంటారు. సాయంత్రం 4.00 గంటలకు..లి కాకాని గ్రామంలో తిరిగి ఎన్నికల ప్రచారంప్రారంభమవుతుంది. రాత్రి 7 గంటలకు..లి కాకాని గ్రామంలో ఎన్నికల ప్రచారం ముగింపు సభ జరుగు ఉంది ఈ విషయాన్ని అంబటి మురళీకృష్ణ కార్యాలయం, మంగళవారం సాయంత్రం వెల్లడించారు.

# ఇంటింటి ప్రచారానికీ అనుమతి




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సభలు, సమావేశాలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాల అనుమతులకు రాజకీయ పార్టీలు సువిధ పోర్టల్ suvidha.eci.gov.in వినియోగించాలని సీఈవో ముకేశ్‌కుమార్ మీనా సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సచివాలయంలోని ఈసీ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. వైకాపా, తెదేపా, భాజపా, కాంగ్రెస్, వామపక్ష పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఇంటింటి ప్రచారానికి, సభలు, ర్యాలీల నిర్వహణకు అనుమతి తీసుకోవాల్సిందేనని సీఈవో స్పష్టం చేశారు. సభలు, ర్యాలీలు, ప్రచారంపై 48 గంటల ముందుగానే సువిధ యాప్, పోర్టల్ నుంచి సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసిన 24 గంటల్లోగా ప్రచారానికి సంబంధించిన అన్ని అనుమతులు జారీ అవుతాయని స్పష్టం చేశారు. ఆన్ లైన్ నామినేషన్లు, అఫిడవిట్ దాఖలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రచార కార్యక్రమాల కోసమే సువిధా పోర్టల్ రూపకల్పన చేసినట్టు వివరించారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అనుసరించాల్సిన విధివిధానాలు, తీసుకోవాల్సిన అనుమతులపై అవగాహన ఉండాలని స్పష్టం చేశారు.

# ఇంటింటా ప్రచారం చేయాలంటే అనుమతి తప్పనిసరి



## గుంటూరు కమిషనర్ కీర్తి చేకూరి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్ధులు ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు చేయాలంటే తప్పనిసరిగా 48 గంటల ముందే దరఖాస్తు చేసి, అనుమతి పొందాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో, పశ్చిమ నియోజకవర్గ ఆర్ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ %ఢ% ఆర్ఓ మాట్లాడుతూ ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల అభ్యర్ధులు తమ ప్రచార ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు చేపట్టడానికి 48 గంటల ముందే రిటర్నింగ్ అధికారి నుండి తగిన అనుమతులు పొందాలని, అందుకు తగిన విధంగా జిఎంసి ప్రధాన కార్యాలయంలో తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు వేరువేరుగా సింగిల్ విండో కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, లౌడ్ స్పీకర్ల వినియోగం, బోర్డ్ లు, బ్యానర్లు, తాత్కాలిక పార్టీ కార్యాలయాల ప్రారంభం తదితర అంశాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారి నుండి అనుమతి పొందాలన్నారు. అలాగే అభ్యర్ధులు ప్రచురించే కరపత్రాలను ముందుగా జిల్లా ఎన్నికల అధికారి అనుమతితో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటి సర్టిపై చేసిన తదుపరి మాత్రమే పంపిణీ చేసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై ఏ విధమైన రాజకీయ పార్టీల ప్రచారాలు చేయడానికి వీలులేదని, అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న కమర్షియల్ స్థలాల్లో కూడా రాజకీయ పార్టీల ప్రచార బోర్డ్ లు, బ్యానర్లు ఏర్పాటు చేయడానికి వీలు లేదని ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలని సూచించారు. నగరంలోని ప్రైవేట్ హోర్డింగ్స్, బోర్డ్ లను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమాన ప్రాతిపదికగా కేటాయించడానికి సిటి ప్లానర్ ప్రతిపాదనలు సిద్దం చేయాలని, తదుపరి జిల్లా ఎన్నికల అధికారి అనుమతి మేరకు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన రాజకీయ పార్టీలకు కేటాయింపులు చేస్తామని తెలిపారు. సమావేశంలో ఏఆర్ఓలు ప్రదీప్ కుమార్, వెంకట లక్ష్మీ, సునీల్, మేనేజర్ ప్రసాద్, సూపరిండెంట్ పద్మ, రాజకీయ పార్టీలైన వైఎస్సార్సీపి నుండి డి.జాని బాబు, టిడిపి నుండి ఓంకార్, బిఎస్పి నుండి సిహెచ్.వాసు, అమ్ ఆద్మీ నుండి సేవకుమార్, కాంగ్రెస్ నుండి జాని భాష, సిపిఎం నుండి ఖాసిం షాహిద్, ఎంసిసి, ఎక్స్పెండీచర్ టీం లు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు ప్రత్యేక ఏర్పాట్లు

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాల సుబ్రమణ్యం

అవనిగడ్డ, మేజర్ న్యూస్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యం తెలిపారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అవనిగడ్డ నియోజకవర్గం లో మొత్తం 267 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు పోలింగ్ కేంద్రాలన్నింటినీ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలింగ్ సిబ్బంది అందరికీ ట్రైనింగ్ క్లాసులు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లుగా 2,11,108 మంది ఉండగా వారిలో పురుషులు 1,04,037 మంది, స్త్రీలు 1,07,053 మంది థర్డ్ జెండర్ 18 మందిని గుర్తించినట్లు తెలియజేశారు. వీరితో పాటు వికలాంగ ఓటర్లు-4479 మంది , 85 సంవత్సరాల పైబడినవృద్ధులు - 1471 మందిని గుర్తించి వారికి ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 53 గుర్తించినట్లు తెలియజేశారు 140 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లను కూడా అందుబాటులో



ఉంచామని అన్నారు సి విజిల్ యాప్ ద్వారా వెంటనే సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అవనిగడ్డ డిఎస్పి మురళీధర్ మాట్లాడుతూ, ఎన్నికల నిమిత్తం అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో 1250 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు నియోజకవర్గంలో రెండు చెక్ పోస్టులను ఏర్పాటు చేయగా, ఈ రెండు చెక్ పోస్టుల ద్వారా ఇప్పటివరకు 35 లక్షల రూపాయల నగదు, 165 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో 9 మంది గన్ లైసెన్స్ దారులను గుర్తించి వారి వద్ద నుంచి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరిగేలా నియోజకవర్గంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సిఐ త్రినాథ్ మండల రెవెన్యూ అధికారి నాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలను భారీ మెజార్టీతో గెలిపించాలి





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** విలువలతో కూడిన రాజకీయాతో యువతరానికి స్పూర్తిగా ప్రజాసేవకు అకుంఠిత దీక్ష అంకిత భావంతో ప్రజల మనసులు గెలుచుకున్న ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు భారీ మెజారిటీతో గెలవటం ఖాయమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్ధిగా ప్రకటింపబడిన సందర్భంగా పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవ రాయలుని గుంటూరు పశ్చిమ టిడిపి అభ్యర్ధి గల్లా(పిడుగురాళ్ల) మాధవితో కలిసి గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలుగుయువత సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయాన్ని కాంక్షిస్తూ సైకిల్ గుర్తుతో కూడిన జ్ఞాపికను అందజేశారు. ఎంపి లావు శ్రీకృష్ణ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్ధిగా భారీ మెజారిటీతో గెలవటం ఖాయమని తెలుగుయువత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు చెరుకుపల్లి నాగరాజు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్, గుంటూరు పశ్చిమ వాణిజ్య విభాగం అధ్యక్షులు తల్లం శేఖర్, తెలుగుయువత నాయకులు చిక్కాల శివరామ కృష్ణ,శొంఠినేని అనిల్,సింగు నాగమల్లేశ్వరావు, బుల్లా కుమార్ బాబు,షేక్ రఫీ,శ్రీపతి రాంబాబు,శేషాద్రి సాంబశివరావు, పొత్తూరి వెంకటేశ్వరావు,రాము తధితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలు స్వాధీనం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** అక్రమంగా మద్యం బాటిళ్లను తరలిస్తుండగా ఓవ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసినట్లు మంగళగిరి పట్టణ ఎస్ఐ ఖాజీ బాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరి నగర పరిధిలోని నిడమర్రు గ్రామానికి చెందిన రవి మంగళవారం 20 మద్యం బాటిళ్లను నగరంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలలో కొనుగులు చేసి నిడమర్రు లోని గొలుసు దూకాణానికి తరలిస్తుండగా గౌతమ బుద్ధ రోడ్డులో పట్టుకొన్నట్లు తెలియజేసారు. 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామని పట్టుబడితే ఎంతటివారినైన వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పట్టుకున్న వారిలో పోలీసు కానిస్టేబుల్ యుఎస్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## వీరపనేనిగూడెంలో యాక్సిడెంట్



### మృతుల వివరాలు గుర్తింపు

**గన్నవరం, మార్చి 26, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం వీర పనేనివారిగూడెం వద్ద మంగళ వారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఘటనలో మృతిచెందిన మహిళలను వీర్ల బుజ్జి(50), వీర్ల సుజాత (35)గా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. వీరిది నూజివీడు పోలీస్ సర్కిల్ పరిధిలోని ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లి గ్రామమని ఆత్కూరు ఎస్సై పైడి బాబు మంగళవారం తెలిపారు. ప్రమాదానికి గురైన ఆటో చిన్న ఆగిరిపల్లికి చెందిన శివరామకృష్ణది గా గుర్తించారు.

## నేడు సత్యమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు

**నందిగామ, మార్చి 26, మేజర్ న్యూస్:** మండలం లోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈనెల 27వ తేదీ బుధవారం హుండీ కానుకలు లెక్కింపు నిర్వహించ నున్నట్లు ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య, ఆలయ కమిటీ చైర్మన్ ఆలోకం శ్రీనివాసరావు ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు, దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా ఉదయం 11 గంటలకు జరిగే హుండీ కానుకల లెక్కింపులో ఆసక్తిగల భక్తులు పాల్గొనవచ్చునని ఈవో సీతారామయ్య తెలిపారు.

## వర్గాలు కాదు వ్యూహం

**మైలవరం టీడీపీలో ఆ సామాజిక వర్గం సరికొత్త వ్యూహం ఇది**

**గ్రూపులంటూ తల దిక్కు - క్యాడర్ కు కాపాడుకున్న నాయకులు**

**నాయకుల తీరు కు షాక్ లో కార్యకర్తలు**



**మైలవరం, మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గ టిడిపిలో గత కొంతకాలంగా వెరైటీ రాజకీ యం నడుస్తుంది. రెండుసార్లు గెలిచి ఒకసారి ఓడి 5 య్యేళ్లు ఇన్చార్జిగా ఉన్న ఉమాకు వ్యతిరేకంగా కొన్ని గ్రూపులు నడిచాయి.. సీటు నాకు కావాలంటూ బొమ్మ సాని సుబ్బారావు, కాదు నాకే అంటూ గన్నె ప్రసాద్, మరి కొంతమంది నాయకులు హోరాహోరీగా ప్రచారం సాగించారు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు కార్యక్రమాలు నిర్వహించారు... కొంత క్యాడర్ ని ఏర్పాటు చేసుకున్నారు. ఏం జరుగుతుందో అని అందరూ ఆశ్చర్యంగా మైలవరం వైపు చూసేలాగా టిడిపి వ్యవహారం గడిచింది.

చివరకు అదేదో సామెత చెప్పినట్లు వైసిపి నుండి వచ్చి వసంత వెంకటకృష్ణ ప్రసాద్ సీటు ఎగరేసికెళ్లారు. ముందు కొంచెం బెట్టు చేసిన తరువాత టీడీపీ నాయకులు ఒకరి తర్వాత ఒకరు వసంతకు...అధినేత మాటే మాకు శిరోధార్యం అంటూ మద్దతు తెలిపారు. (లోపల జరిగింది అప్రస్తుతం)

ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ? ముందు ఎందుకు ఆరాటపడ్డారు ? తర్వాత ఎందుకు డీలపడ్డారు ? అని కార్యకర్తలు కొంత మంది టీడీపీ కిందిస్థాయి నాయకులు చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇదంతా ఒక వ్యూహంలో భాగమని, ఉమా వ్యతిరేకవర్గం వేరే పార్టీలకు ఆకర్షితులు అవ్వకుండా వారిని కాపాడేందుకు, పథకం రచించి సీటు ఆశించినట్లు... క్యాడర్ను జారిపోకుండా కాపాడారు అని అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు విశ్లేషకులు..

ఇదంతా ఆ సామాజిక వర్గం ఆడిన ఆటలలో భాగమని, వ్యూహంలో భాగంగా చివరకు సీటు ఎవరికి వచ్చిన కలిసి చేసేందుకు ముందే అందరూ పక్కా ప్రణాళిక రూపొందించారని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు...

కానీ కోస మెరుపు:- వారి కోసం చించుకొని, రోడ్డెక్కి, జై కోట్టి, వేరే వర్గాన్ని దూషించిన కార్యకర్తలు మాత్రం ఈ నాయకుల ఆటలు చూసి ఏం చేయాలో తెలియక షాక్ లో ఉన్నారు ప్రస్తుతానికి.....